PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 226 | విజయవాడ, ఆదివారం 19 మార్చి 2023 | 8 + 6 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 19 March 2023 | Rs

కొనుగోళ్లలో నాన్చుడు

- ఇదిగో అదిగో అంటూ 20 రోజులుగా కాలయాపన
- వర్షాలకు దొరికిపోయిన ధాన్యం రైతులు
- నానాపాట్లు పడుతున్న అన్నదాతలు

లోపలి పేజీలో..

నేడు విశాఖలో భారత్, ఆసీస్ వన్డే మ్యాచ్

- పొంచివున్న వర్షం ముప్పు
- విశాఖ చేరుకున్న ఆటగాళ్లు

లోపలి పేజీలో..

ధర్నా చేస్తున్న రైతులు

మహా రైతు విజయం!

- డిమాండ్లపై దిగొచ్చిన మహారాష్ట్ర సర్కార్
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు హామీ
- అన్నదాతలకు ఎఐకెఎస్ అభినందనలు

ముంబయి : రైతుల లాంగ్‌మార్చ్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చింది. నాసిక్ నుంచి ముంబయి వరకు పాదాలు బొబ్బలెక్కి, నెత్తురోడుతున్నా లెక్కచేయక కదం తొక్కుతూ అయిదు రోజులు ఏక రీతిన సాగిన ఈ రైతు యాత్రకు మహా విజయం లభించింది. రైతుల డిమాండ్లను ఒప్పుకుంటున్నట్లు రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ప్రకటించింది. దీంతో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నేతలు తమ కిసాన్ లాంగ్ మార్చ్‌ను ముగించి, ఉద్యమాన్ని వాయిదా వేస్తున్నట్లు శనివారం నాడిక్కడి వసింద్‌లోని ఈద్గా మైదాన్‌లో జరిగిన బహిరంగ సభలో రైతు నేత జెపి గవిట్ ప్రకటించారు. ఇది రైతుల విజయమని ఆయన అన్నారు. లాంగ్‌మార్చ్‌లో పాల్గొని అసువులు బాసిన నాసిక్‌లోని దిండోరికి సమీప గ్రామానికి చెందిన 58 ఏళ్ల రైతు పాండలిక్ అంబో జాదవ్‌కు ఈ విజయాన్ని అంకితమిస్తున్నామని రైతు నాయకులు ప్రకటించారు. జాదవ్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించారు. రైతుల డిమాండ్లన్నిటినీ ప్రభుత్వం ఆమోదించిందని గవిట్ చెప్పారు. పాలనా సంబంధమైన కొన్ని అంశాల కోసం ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతుల డిమాండ్లను ఎలా నెరవేర్చాలన్న అంశానికి సంబంధించి నిర్దిష్ట కాలపరిమితిలో కమిటీ తన నివేదికను ఇవ్వాల్సి వుంది. గతంలో రైతాంగ ఉద్యమాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నించిన ప్రభుత్వం కిసాన్ లాంగ్ మార్చ్ బలాన్ని చూసి రైతులతో మాట్లాడేందుకు ముందుకు వచ్చారని గవిట్ పేర్కొన్నారు. "మా డిమాండ్లను ఆమోదించినందుకు వారికి మా కృతజ్ఞతలు." అని ఆయన తెలిపారు. రైతులు తిరిగి తమ ఇళ్లకు వెళ్లేందుకు వీలుగా వసింద్ నుంచి నాసిక్‌కు ప్రత్యేక రైలును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎఐకెఎస్ పట్ల రైతులకు పూర్తి విశ్వాసం వుందని రైతాంగ నేత జితేంద్ర చోప్డే వ్యాఖ్యానించారు. "విజయం సాధించిన తర్వాతనే మేం వసింద్ నుంచి తిరిగి వెళుతున్నాం. ఒకవేళ ప్రభుత్వం మమ్మల్ని మోసగించాలని చూసినట్లైతే, ఆరు మాసాల తర్వాత మరింత పెద్ద సంఖ్యలో తిరిగి ఇక్కడకు వస్తాం." అని చెప్పారు.

కార్మిక నేత, సిఐటియు

మిగతా 5లో

వైసిపికి ఎదురుగాలి

- మూడు పట్టభద్రుల స్థానాలు టిడిపికే
- రాంగోపాల్‌రెడ్డి, చిరంజీవిరావు, శ్రీకాంత్ గెలుపు

రాంగోపాల్‌రెడ్డి

శ్రీకాంత్

చిరంజీవిరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి ఎదురుగాలి వీచింది. మూడు స్థానాలూ టిడిపికే దక్కాయి. ఆద్యంతం అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన పశ్చిమ రాయలసీమ (ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గంలో పట్టభద్రులు టిడిపికే పట్టం కట్టారు. టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపొందారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు శనివారం సాయంత్రం వరకు కొనసాగింది. ప్రథమ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో వైసిపి అభ్యర్థి స్వల్ప మెజార్టీ సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనూ వైసిపి స్వల్ప మెజార్టీ సాధిస్తూ వచ్చింది. చివరి రెండు ఎలిమినేషన్లలో టిడిపి అభ్యర్థి విజయ తీరాలకు చేరుకున్నారు.

ఈ నియోజకవర్గంలో మొత్తం 2,45,687 ఓట్లు పోలయ్యాయి. 11 రౌండ్లలో జరిగిన తొలి ప్రాధాన్యత లెక్కింపులో 19,239 ఓట్లు అనర్హమైనవి తొలగించారు. మిగిలిన 2,26,448 ఓట్లను లెక్కించారు. 49 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నా చివరి వరకు ముగ్గురి మధ్యే ప్రధానంగా ఓట్ల పంపిణీ జరిగింది. వైసిపి, టిడిపిలకు పోటాపోటీగా ఓట్లు వచ్చాయి. ప్రథమ ప్రాధాన్యత ఓట్లలో వైసిపి అభ్యర్థి రవీంద్రరెడ్డికి 95,659, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 94,149 ఓట్లు వచ్చాయి. దీంతో, వైసిపి అభ్యర్థికి 1,820 ఓట్ల మెజార్టీ లభించింది. అయితే, మేజిక్ ఫిగర్‌కు కావాల్సిన ఓట్లు సాధించలేకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను అధికారులు లెక్కించారు. చివరకు టిడిపి అభ్యర్థికి 1,09,781 ఓట్లు, వైసిపి అభ్యర్థికి 1,02,238 ఓట్లు వచ్చాయి. దీంతో, 7,543 ఓట్లతో రాంగోపాల్‌రెడ్డి గెలుపొందారు. పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు 20.188 ఓట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.

రీ కౌంటింగుకు వైసిపి పట్టు...

ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత రీ కౌంటింగ్‌కు వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి పట్టుబట్టారు. అలా చేయడానికి వీల్లేదని ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి చెప్పడంతో చేయాల్సిందేనంటూ కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఆయన బైటాయించి నిరసన తెలిపారు. శనివారం నాడు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే వైసిపి నాయకులు కౌంటింగ్‌లో ఏదోక వివాదాన్ని రాజేసే ప్రయత్నం చేస్తూ వచ్చారు. గురువారం రాత్రి కొంతమంది యువకులను తీసుకొచ్చి ఎటువంటి కారణం లేకుండానే ఘర్షణకు దిగారు. దీంతో, వారిని పోలీసులు బయటకు తీసుకెళ్లారు. కౌంటింగ్ కేంద్రంలోకి టిడిపి నాయకులను అనుమతిస్తున్నారంటూ వైసిపి అభ్యర్థి శుక్రవారం వివాదాన్ని రేపేందుకు ప్రయత్నించారు. శనివారం నాడు కౌంటింగ్ తరువాత తిరిగి రీకౌంటింగ్ చేయాలంటూ ఆందోళనకు దిగారు. రీ కౌంటింగ్‌కు కలెక్టర్ అంగీకరించలేదు. ఎన్నికల ఫలితాలను ప్రకటించారు.

ఉత్తరాంధ్రలో...

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని టిడిపి దక్కించుకుంది. ఆ పార్టీ తరుపున బరిలోకి దిగిన వేపాడ చిరంజీవిరావు విజేతగా నిలిచారు. మొదటి ప్రాధాన్యతలో ఓట్లలో ఎనిమిది రౌండ్లలోనూ ఆధిక్యం కనబరిచారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో విజేతగా నిలిచారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 2,89,214 ఓట్లకుగానూ 2,01,335 పోలయ్యాయి. వాటిలో 12,318 ఓట్లు చెల్లలేదు. 1,89,017 ఓట్లు చెల్లాయి. టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు 82,957 ఓట్లు (43.89 శాతం) మొదటి ప్రాధాన్యంలో వచ్చాయి. ప్రధాన ప్రత్యర్థి

మిగతా 5లో

వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేక తీర్పు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ తీర్మానం
- పిడిఎఫ్ అభ్యర్థులు ఓడిపోవడం బాధాకరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసన మండలి ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో విద్యావంతులు వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును సిపిఎం స్వాగతించింది. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్ర ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని తెలిపింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం విజయవాడలో వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మీడియాకు విడుదల చేశారు. అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించడం మొదలు డబ్బు వెదజల్లడం, అధికార దుర్వినియోగం, దొంగ ఓట్లు వేయించడం వరకూ అధికార వైసిపి అనేక అక్రమాలకు పాల్పడినా వారికి పరాజయం తప్పలేదని తెలిపింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర శ్రమజీవుల సమస్యలను పరిష్కరించలేదు సరికదా వారు సాగించిన ఉద్యమాలపై తీవ్ర నిర్బంధం విధించిందని పేర్కొంది. ప్రభుత్వ తీరుకు ప్రతిఘటనే పట్టభద్రుల తాజా తీర్పని, ప్రభుత్వ విధానాలకు నిరసనగానూ, వాటికి వ్యతిరేకంగా సాగిస్తున్న ఉద్యమాల కొనసాగింపుగానే పట్టభద్రుల ఓటును వినియోగించారని వివరించింది. ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలపై నిరంతరాయంగా, నిస్వార్థంగా పనిచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు ఓడిపోవడం బాధాకరమని తెలిపింది. ప్రజా ఉద్యమాలను మరింత సంఘటితం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఇది వెల్లడిస్తున్నదని, ఉపాధ్యాయ స్థానాల్లో వైసిపిని ఓడించేందుకు తెలుగుదేశం పార్టీ ఆసక్తి చూపకపోవడం రాజకీయ వైఫల్యంగా భావిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం పేర్కొంది. రానున్న రోజుల్లో మరిన్ని ఐక్య ఉద్యమాలను నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం మెడలు వంచాలని, అన్ని వర్గాలు, తరగతుల ప్రజానీకం పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాలపై పునరాలోచించి, ప్రజానుకూల చర్యలు చేపట్టాలని, నిర్బంధ వైఖరిని విడనాడాలని కోరింది.

నిండా ముంచిన వాన

- నీట మునిగిన వరి
- నేలమట్టమైన మామిడి, అరటి, మొక్కజొన్న
- చెట్టు కూలి మహిళ మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం

అకాల వర్షం అన్నదాతలను నట్టేట ముంచింది. ఆరుగాలం శ్రమించిన రైతుకు కన్నీరే మిగిల్చింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పంటలను దెబ్బతీసింది. శుక్ర, శనివారాల్లో కురిసిన భారీ వర్షం, వడగళ్లు, ఈదుగుగాలులకు చేతికొచ్చిన పంట నీటిపాలైంది. భారీగా పంట నష్టం సంభవించింది. మొక్కజొన్న, పొగాకు, పిందె దశలో ఉన్న పెసర, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది. మిరప రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. వరి పంట కోసి కుప్పలు వేయడంతో ఓదెలు తడి ముద్దయ్యాయి. అరటి చెట్లు గెలలతో సహా విరిగిపడ్డాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వరి, మామిడి, మిర్చి, మొక్కజొన్న, పొగాకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో ఈదురు గాలులకు చెట్టు కూలి రేకుషెడ్డుపై పడడంతో గ్రామానికి చెందిన సంధ్య (37) అక్కడికక్కడే మతి చెందారు. నూజివీడు మండలంలోని పోతిరెడ్డిపల్లి, గొల్లపల్లి, తుక్కులూరు తదితర గ్రామాల్లో సుమారు వంద ఎకరాల్లో పొగాకు పంట దెబ్బతింది. వర్షాల కారణంగా పందిళ్లపై ఉన్న పొగాకు పూర్తిగా తడిసింది. పాలిథిన్ పరదాలు అద్దెకు తీసుకొచ్చి కప్పినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయిందని రైతులు వాపోయారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బాలాయపల్లి, పాకపూడి, గొట్టకాడు, మన్నూరు, నిండలి, వెంగమాంబపురం, యాచవరం, నిడిగల్లు, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లో 260 ఎకరాల్లో వరి పైరు నీట మునిగింది. 70 శాతంపైగా కంకులు రాలిపోయి నీటిలో కలిసిపోయాయి. 150 ఎకరాల్లో మామిడికి నష్టం వాటిల్లింది. శ్రీకాళహస్తి రూరల్ అమ్మచెరువు గ్రామంలో పిడుగుపాటుకు మూడు పశువులు మృతి చెందాయి. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం అంచులవారిపాలెంలో మామిడి తోటలు నేలకొరిగాయి. మామిడి పూత, పిందెలు రాలిపోయాయి. ఈదురు గాలులకు అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై లారీ బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. కోళ్లఫారం కుప్పకూలిపోవడంతో సుమారు 700 కోళ్లు చనిపోయాయి. గుంటూరు జిల్లాలో మిరప, పొగాకు పంటలు దెబ్బతిన్నాయి. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం, శింగనమల, పుట్లూరులో వడగళ్ల వాన కురిసింది. ఈదరు గాలులతో కూడిన వడగళ్ల వాన కురవడంతో మామిడి, అరటి, మునగ చెట్లు నేలకూలాయి. మొక్కల నర్సరీలు నేల మట్టం అయ్యాయి. ప్రకాశం జిల్లా దర్శిలో వరి ఓదెలు తడిసి ముద్దయ్యాయి. కొత్తపల్లి, తాళ్ళూరు మండలంలోని బొద్దికూరపాడు, చింతలపాలెం గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బాపట్ల జిల్లా భట్టిప్రోలులో రెండు రోజులుగా కురుస్తున్న

మిగతా 2లో

అనంతపురం జిల్లా శింగనమల మండలం నాయనపల్లి క్రాస్‌లోని నర్సరీలో పడిన వడగండ్లు

ఇమ్రాన్ ఖాన్ అరెస్టు వారెంట్ రద్దు

ఇస్లామాబాద్ : తోషఖానా కేసులో పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై ఉన్న అరెస్టు వారెంట్‌ను అదనపు జిల్లా సెషన్స్ కోర్టు శనివారం రద్దు చేసింది. ఘర్షణలు, ఉద్రిక్తతల నడుమ ఇమ్రాన్ ఖాన్ స్థానిక కోర్టుకు హాజరు కావడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టు విచారణకు హాజరుకావడానికి గతంలో తిరస్కరించినందుకు గాను ఆయనపై అరెస్టు వారెంటు జారీ అయింది. ఆయన కోర్టుకు హాజరవుతానని చెప్పిన తరువాత కూడా భద్రతా బలగాలు ఆయన నివాసాన్ని ముట్టడించాయి. ఈ సందర్భంగా పిటిఐ ఆయన మద్దతుదారులకు, భద్రతా దళాలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆ సమయంలో కోర్టు ఆవరణలో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడ హాజరు రిజిష్టర్‌లో సంతకం పెట్టి తిరిగి వెనక్కి వెళ్లేందుకు అదనపు సెషన్స్ జడ్జి జఫర్ ఇక్బాల్ అనుమతించారు. ఈ కేసుపై విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు.

ఎన్‌టిటిపిఎస్‌లో ప్రమాదం

ఇద్దరు కాంట్రాక్టు కార్మికులు దుర్మరణం

ప్రజాశక్తి- ఇబ్రహీంపట్నం

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్)లో శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కాంట్రాక్టు కార్మికులు దుర్మరణం చెందారు. లిఫ్ట్ తెగిపడడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఎన్‌టిటిపిఎస్ స్టేజ్-5లోని 800 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ పనులను విజయవాడకు చెందిన పవర్ మిక్ కంపెనీ చేపట్టింది. ప్లాంట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ట్రయల్ రన్ కూడా వేశారు. ఇంకా మిగిలిన కొన్ని పనులను పూర్తి చేసేందుకు రోజువారి పనుల్లో భాగంగా ఎనిమిది మంది కాంట్రాక్ట్ కార్మికులు లిఫ్ట్‌లోపైకి వెళ్లారు.

ఆరుగురు కార్మికులు మధ్యలో దిగిపోయారు. మిగిలిన ఇద్దరు లిఫ్ట్‌లో ఉన్నారు. ఆ సమయంలో ప్రమాదవశాత్తూ లిఫ్ట్ తెగి ఒక్కసారిగా 70 అడుగుల ఎత్తు నుండి కింద పడింది. దీంతో, లిఫ్ట్‌లో ఉన్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టు కార్మికులు చోటా సింగ్ (23), జితేందర్ సింగ్ (24) అక్కడికక్కడే మృతి చెందారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాతకాలం నాటి లిఫ్ట్ కావడంతో నాణ్యత లోపించి ఒక్కసారిగా తెగిపోయినట్లు సమాచారం.

చోటా సింగ్

జితేందర్ సింగ్

రూ.25 లక్షల పరిహారం చెల్లించాలి..

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్. శ్రీనివాస్, జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కల గాంధీ, టిడిపి మండల నాయకులు తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజినీర్‌తో మాట్లాడారు. ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ వద్ద వెస్ట్‌జోన్ ఎసిపి హనుమంతరావుతో చర్చలు జరిపారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

ఖలిస్థాన్ వేర్పాటువాది అమృత్‌పాల్ సింగ్ అరెస్ట్

న్యూఢిల్లీ : ఖలిస్థాన్ వేర్పాటువాద సానుభూతిపరుడు, రాడికల్ ఆర్గనైజేషన్ 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు అమృత్‌పాల్ సింగ్‌ను పంజాబ్ స్పెషల్ టీమ్ పోలీసులు ఎట్టకేలకు శనివారం అరెస్టు చేశారు. ఆయన తన అనుచరులతో కలిసి జలంధర్ జిల్లా షాకోట్ తాలూకాకు వెళ్తున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో.. స్పెషల్ టీమ్ పోలీసులు షాకోట్‌లో అన్నివైపులా రహదారులను బారికేడ్లతో మూసివేశారు. సమాచారం చేరవేసుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, స్థానిక పోలీసుల సహకారంతో మొత్తం ఏడు జిల్లాల్లో అమృత్‌పాల్ కాన్వాయ్‌ని చేజ్ చేశారు. ఈ చేజింగ్‌లో మొత్తం వంద పోలీస్ కార్లు పాల్గొన్నాయి. చివరికి నిందితుల కాన్వాయ్ షాకోట్ తాలూకాకు చేరుకుని రోడ్లన్నీ మూసివుండటంతో పోలీసులకు చిక్కింది. అమృత్‌పాల్‌ను స్పెషల్ టీమ్ అదుపులోకి తీసుకుంది. చేజింగ్ సమయంలోనే ఆరుగురు పాల్ అనుచరులు పోలీసులకు చిక్కారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్నెట్‌పై బ్యాన్ కొనసాగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.

లక్నోలో ఆందోళన చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు

యుపిలో విద్యుత్ ఉద్యోగుల సమ్మె సక్సెస్

- యోగి సర్కారు కక్షసాధింపు చర్యలు
- 1332 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేటు

లోపలి పేజీలో..

సిఎం ఢిల్లీ పర్యటన దేనికోసం?

- శాసనసభలో టిడిపి వాయిదా తీర్మానం
- చర్చకు అనుమతివ్వని స్పీకర్
- టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

ప్రభుత్వ తీరును నిరసిస్తూ అసెంబ్లీ ప్రాంగణంలో ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన స్వప్రయోజనమా రాష్ట్ర ప్రయోజనమా శాసనసభలో చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు తమ్మినేని సీతారాం తిరస్కరించడంతో టిడిపి ఎమ్మెల్యేలు చర్చకు పట్టుబడుతూ నిరసనకు దిగారు. శనివారం సభ ప్రారంభం కాగానే సిఎం ఢిల్లీ పర్యటనపై తామిచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాల్సిందేనని టిడిపి ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ పోడియంపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడం పట్ల నినాదాలు చేస్తూ పేపర్లను చింపి స్పీకర్‌పైకి వేశారు. టిడిపి సభ్యుల తీరుపట్ల స్పీకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను సజావుగా జరగకుండా చేయడం సరికాదని సీట్లలోకి వెళ్లి కూర్చోవాలని స్పీకరు కోరారు. టిడిపి సభ్యులను సస్పెండ్ చేయాలని శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తీర్మానించగా.. పది మంది టిడిపి ఎమ్మెల్యేలను సభనుండి స్పీకరు సస్పెండ్ చేశారు. కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, గద్దె రామ్మోహన్‌రావు, వెలగపూడి రామకృష్ణ, బెందాళం అశోక్, డోలా బాలవీరాంజనేయులు, ఆదిరెడ్డి భవాని, గొట్టిపాటి రవికుమార్, గణబాబు, మంతెన రామరాజును సస్పెండ్ చేశారు. అవినాష్‌రెడ్డిని అరెస్టు నుంచి కాపాడుకునేందుకు ఢిల్లీ పెద్దల వద్దకు సిఎం జగన్ వెళ్లారని టిడిపి సభ్యులు అనడంతో చంద్రబాబు నాయుడులా చీకట్లో చిదంబరంను కలవలేదని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే సిఎం ఢిల్లీకి వెళ్లారని వైసిపి ఎమ్మెల్యేలు అన్నారు. ఇందుకు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జోక్యం చేసుకుని చంద్రబాబు 30 పర్యాయాలు ఢిల్లీకి వెళ్లారని, ఈ అంశంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు. మార్షల్స్ వచ్చి టిడిపి ఎమ్మెల్యేలను బయటకు పంపారు. శాసనసభ ప్రారంభంకు ముందు కూడా టిడిపి ఎమ్మెల్యేలు ప్లకార్డులతో ప్రదర్శనగా సభకు వచ్చారు.

టిడిపి ఎమ్మెల్సీల వాకౌట్

సిఎం ఢిల్లీ పర్యటనపై శాసనమండలిలో చర్చించాలని టిడిపి సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఛైర్మన్ మోషేన్‌రాజు దీన్ని తిరస్కరించంతో టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

నేడు జగనన్న విద్యాదీవెన విడుదల

- 9.86 లక్షల మంది విద్యార్థులకు రూ.698.68 కోట్లు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

2022 అక్టోబరు-డిసెంబరు మూడు నెలలకు సంబంధించిన జగనన్న విద్యాదీవెన పథకం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేయనుంది. దీనికి ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ఈ నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9.86 లక్షల మంది ఖాతాల్లో రూ.698.68 కోట్లు జమకానున్నాయి.

అసెంబ్లీలో మూడు బిల్స్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం

- మరో రెండు బిల్లులకు ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభలో శనివారం మూడు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మరో రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్స్ (చుక్కలు భూములు) అప్‌డేషన్ ఇన్- రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ (అమెండ్‌మెంట్) బిల్లు -2023, ఆంధ్రప్రదేశ్ రైట్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదారు పాస్‌బుక్స్ (సవరణ) బిల్లు, 2023 ఆంధ్రప్రదేశ్ ఇనామ్స్ (రద్దు మరియు రైత్వారీగా మార్చడం) సవరణ బిల్లులను రెవెన్యూ మినిస్టర్ ధర్మాన ప్రసాదరావు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (సవరణ) బిల్లు -2023 , ఆంధ్రప్రదేశ్ పారా వెటర్నరీ అండ్ అలైడ్ కౌన్సిల్ బిల్లు -2023ని మూజు వాణి ఓటుతో అసెంబ్లీ ఆమోదించింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

20న చలో పిడి ఆఫీసు

- ఎపి వెలుగు (యానిమేటర్స్) విఒఎ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఒఎల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్‌ఆర్ పాలసీ అమలుచేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన పిడి కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో విఒఎలందరూ పాల్గొనాలని ఎపి వెలుగు (యానిమేటర్స్) విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) కోరింది. ఈ మేరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రూపాదేవి, కె ధనలక్ష్మి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. గ్రామ సమాఖ్యలను కలపడం ఆపాలని కోరారు. వయసుపైబడిన, అనారోగ్యంతో ఉన్నవారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 20న పిడి కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.

21న చలో డిఎంహెచ్‌ఒ ఆఫీసు

- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆశా వర్కర్స్ నియామకాలు ప్రభుత్వం ద్వారానే జరగాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వ సెలవులు, మెటర్నటీ లీవులు, గ్రూప్ ఇన్సూరెన్స్ ఇతర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21న చలో డిఎంహెచ్‌ఒ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోశమ్మ, కె ధనలక్ష్మి శనివారం ప్రకటన విడుదల చేశారు. హెల్త్ కమిటీల ద్వారా నియామకాలు జరపడం వల్ల రాజకీయ నాయకుల ప్రాబల్యం పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యాన 21న అన్ని జిల్లా కేంద్రాల్లో డిఎంహెచ్‌ఒ కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలని కోరారు.

పోలీస్ బిల్లుల బకాయిలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలీసులకు చెల్లించాల్సిన బిల్లుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. చాలా కాలంగా పోలీసులకు టిఎ, డిఎ బకాయిలు పెండింగ్‌లో ఉంచడంతోపాటు జిపిఎస్ రుణాలను నిలిపివేసింది. ఈ మేరకు పోలీసులకు సంబంధించిన అన్ని రకాల బిల్లుల బకాయిలను, జిపిఎస్ లోన్‌లను ఇచ్చేందుకు క్లియర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

'మాండూస్' పంట నష్టం అందించాం : మంత్రి కాకాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మాండూస్ తుపానుతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం కింద కింద రూ.76.98 కోట్లు చెల్లించామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. శనివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి సభ్యులు ఏలూరి సాంబశివరావు, పయ్యావుల కేశవ్, డోలా బాల వీరాంజనేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయం వెల్లడించారు.

ఉద్యోగులకు బకాయిల్లేవ్

- ఆర్థికశాఖ మంత్రి బుగ్గన
- సమాధానంపై పిడిఎఫ్ అసంతృప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు ఎలాంటి బకాయిలు లేవని ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పిన సమాధానంపై పిడిఎఫ్ సభ్యులు వి బాలసుబ్రహ్మణ్యం, కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులపై మంత్రి సమాధానం స్పష్టంగా లేదని, దాటవేసి తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఉద్యోగుల బకాయిల ప్రశ్నపై శనివారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన ఉద్యోగులకు సంబంధించిన జీతాలు, భత్యాల బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, హెల్త్ స్కీం, ఎపిజిఎల్‌ఐ రుణాలు, ఇతర అన్ని బకాయిలను చెల్లించామని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ సభ్యులు ఉద్యోగులకు సంబంధించిన ఏడు డిఎల బకాయిలు ఇప్పటి

వరకు విడుదల చేయలేదన్నారు. తన మెడికల్ బిల్లులను ఇప్పటి వరకు విడుదల చేయలేదని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. 11వ పిఆర్‌సి మంచిగా ఇస్తామని, డిఎలు సకాలంలో చెల్లిస్తామని సిఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చి మాయ చేశారని వెంకటేశ్వర రావు విమర్శించారు. డిఎల బకాయిలు, 11వ పిఆర్‌సి 18 నెలలు మాత్రమే అమలు చేసి మిగిలింది పదవీ విరమణ తర్వాత చెల్లిస్తామని చెప్పడం అన్యాయమని అన్నారు. చిన్న ఉద్యోగులు, స్కీం వర్కర్లకు నెలల తరబడి జీతాలు బకాయిలు ఉంటున్నాయని తెలిపారు. పోలీసులకు 23 నెలల టిఎలు బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై మంత్రి సమాధానం చెప్పకుండా ప్రశ్న అయిపోయిందని వెళ్లిపోవడం సరికాదన్నారు.

పెండింగ్‌లో నాడు-నేడు నిధులు

ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మనబడి నాడు-నేడు పనులకు సంబంధించిన బిల్లులను రాష్ట్రప్రభుత్వం విడుదల చేయడం లేదని పిడిఎఫ్ సభ్యులు వి బాలసుబ్రహ్మణ్యం, కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, సాబ్జీ తెలిపారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఈ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ పథకం కింద చేపట్టిన పనులను పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి చేయాలని కోరారు. నాడు-కింద పాఠశాలల్లో లైబ్రరీలు ఏర్పాటు చేయాలని వైసిపి సభ్యులు అరుణ్ కుమార్ కోరారు. ఈ పథకం కింద ఉన్న బకాయిలను పది రోజుల్లో చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఉన్నత పాఠశాలలకు కిలో మీటర్ పరిధిలో ఉన్న 4,800 ప్రాథమిక పాఠశాలల 3,4,5 తరగతుల విద్యార్థులను తరలించామని చెప్పారు. ఈ తరలింపు వల్ల విద్యార్థులు డ్రాపౌట్లు కాలేదని సమాధానంగా తెలిపారు.

ఎమ్మెల్సీల గెలుపునకు వ్యూహరచన

- విప్‌లు షురూ
- జారీచేసిన వైసిపి, టిడిపిలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలిలో ఎమ్మెల్యేల కోటా ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష టిడిపి విప్ జారీచేసింది. అధికార వైసిపి కూడా జారీచేస్తున్నట్లు తెలిసింది. మొత్తం ఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఎనిమిది సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఓటింగ్ అనివార్యం అయింది. అయితే ప్రతి సభ్యుడికి 22 మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాల్సి ఉంది. ప్రతిపక్ష టిడిపికి 19 మంది సభ్యులున్నారు. అధికారపార్టీ నుండి దూరంగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిపక్ష సభ్యులకు ఓటు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే టిడిపికి 21 ఓట్లు వస్తాయి. జరిగేది సీక్రెట్ బ్యాలెట్ కావడంతో ఇద్దరికీ ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎవరికి వారు మాక్ ఓటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. అయినా సభ్యులందరూ 20వ తేదీన, ఎన్నికలు జరిగే 23వ తేదీన సమావేశాలకు హాజరు కావాలని విప్ జారీచేస్తామని అధికారపార్టీ ఎమ్మెల్సీలు తెలిపారు.

20వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు మాక్ ఓటింగ్ నిర్వహించడం, 23న అందరూ పోలింగ్‌లో పాల్గొనేలా చేయడానికి విప్ జారీ చేస్తున్నామని వైసిపి ఎల్‌పి ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒక్కో అభ్యర్థికి 20 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు ఓటు వేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు మంత్రుల చాంబర్లలో శనివారం సాయంత్రం సమావేశాలు జరిగాయి. ఏ అభ్యర్థికి ఏయే జిల్లాల ఎమ్మెల్యేలను కేటాయించాలన్నది ప్రాథమికంగా నిర్ణయించారు. వైసిపి నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రతికూలంగా ఉన్నా టిడిపి నుంచి గెలిచి ఇప్పటికే వైసిపికి మద్దతు పలికిన నలుగురితో పాటు జనసేన ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు సహకారంతో వైసిపి అభ్యర్థులు ఏడుగురు గెలిచేలా వ్యూహరచన చేస్తున్నట్లు వైసిపి సీనియర్ నాయకుడొకరు తెలిపారు. ఈమేరకు ఏయే ఎమ్మెల్యేలు, ఏ అభ్యర్థికి మొదటి, రెండో ప్రాధాన్యతలో ఓటు వేయాలో నిర్దేశిస్తూ సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కూడ ఇదేరీతిలో ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు సభకు రావాలని విప్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇదే రీతిలో టిడిపి కూడా తమ ఎమ్మెల్యేలకు విప్ జారీ చేయాలని నిర్ణయించింది. టిడిపి నుంచి గెలిచిన వారందరికి విప్ జారీ చేయనున్నారు. టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపునకు ఆ పార్టీ నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలలో కొంత మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు రాదని ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు ఉన్న వారికి గాలం వేసేందుకు టిడిపి యత్నిస్తోంది. ఎమ్మెల్సీగా గెలవాలంటే కనీసం 22 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.టిడిపి నుంచి 23 మంది గెలుపొందినా నలుగురు వైసిపికి మద్దతు పలుకుతున్నారు. దీంతో వైసిపిలో అసంతృప్తిగా ఉన్న వారిని తమ వైపునకు తిప్పుకోవడంపై టిడిపి దృష్టిపెట్టింది. ఈ మేరకు టిడిపి అధినేత చంద్రబాబు రంగంలోకి దిగారు. ఆయా జిల్లాల నాయకులు ద్వారా వైసిపి అసమ్మతి వర్గాలపై చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. కొన్ని నియోజకవర్గాల్లో వైసిపి ఎమ్మెల్యేలు ఉన్నా అదనపు సమన్వయకర్తల పేరుతో ఇన్‌ఛార్జిలను నియమించారు. కొంత మందికి ఈసారి అవకాశం ఇవ్వబోమని ముందే మానసికంగా సిద్ధం చేస్తున్నారు. దీంతో కొంత మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారు. ఆతరహా వారికి గాలం వేసి చూడాలని టిడిపి నాయకులు యోచిస్తున్నారు.

అంగన్‌వాడీలకు నోటీసులు దుర్మార్గం

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ వర్కర్లను భయభ్రాంతులకు గురి చేసేలా తమ యూనియన్ ప్రాజెక్టు లీడర్లకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 20న నిర్వహించనున్న శాంతియాత్ర ధర్నాకు పోలీసు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 20న విజయవాడ అలంకార్ సెంటర్‌లో జరిగే ఈ ధర్నాలో అంగన్‌వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని నిలిపివేయాలి : ఐద్వా

చలో అసెంబ్లీకి వస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని విధించడాన్ని నిలిపివేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వైసిపిలో అంతర్మథనం

- ప్రభుత్వంపై వ్యతిరేకతే కొంపముంచిందా?
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలపై విశ్లేషణలు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని పట్టభద్రుల శాసన మండలి స్థానాలకు జరిగిన ఎన్నికల్లో గట్టి ఎదురు దెబ్బ తగలడంతో అధికార వైసిపిలో అంతర్మథనం మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వంపై పట్టభద్రుల్లో ఉన్న వ్యతిరేకతను చాటుతోందని ఆ పార్టీ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. ఓటర్ల చేర్పింపు నుంచి పోలింగ్ రోజు వరకూ అధికార దుర్వినియోగానికి పాల్పడడం, కానుకలు, డబ్బులు పంచుతూ దొరికిపోవడంతో ప్రజల్లో వైసిపి అభాసుపాలైంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి, రాజధాని సమస్య, జాబ్‌ఛార్టు సమస్య, డిఎస్‌సి ప్రకటించకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, సిపిఎస్ రద్దు చేయకపోవడం, ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం వంటి వాటిపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను టిడిపి సొమ్ము చేసుకుంది. టిడిపికి జనసేన ఓట్లు కూడా కలిసి వచ్చాయని చెప్తున్నారు. పట్టభద్రుల్లో నిరుద్యోగులు, ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు భావిస్తున్నారు.

ఉత్తరాంధ్ర (ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన వేపాడ చిరంజీవిరావు రాజకీయాలకు కొత్త అయినా, ఓటర్లను పెద్ద సంఖ్యలో కలవకున్నా భారీ విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ఓటమి పాలయ్యారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, పోల్ మేనేజ్‌మెంట్ వైఫల్యం తమ అభ్యర్థి పరాజయానికి కారణమని వైసిపి శ్రేణులు విశ్లేషిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా గాడు చిన్నికుమారి లక్ష్మిని తొలుత ఆ పార్టీ ప్రకటించినా ఆ తర్వాత ఆమెను తప్పించి వేపాడ చిరంజీవిరావును తెరపైకి తెచ్చారు. ఆర్‌సి రెడ్డి కోచింగ్ సెంటర్లలో హైదరాబాద్ నుంచి వైజాగ్ వరకూ 20 ఏళ్లుగా ఎకానమీ ఫ్యాకల్టీగా చిరంజీవిరావు పని చేశారు. ఆయనకు అనేకమంది శిష్యులు ఉన్నారు. వారు చిరంజీవిరావు విజయానికి కృషి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ప్రయివేట్ విద్యా సంస్థలు, యాజమాన్యాలూ సహకరించాయి.

నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

తూర్పు రాయలసీమ (ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు జిల్లాల్లో) 80 వేలకుపైనే నిరుద్యోగ పట్టభద్రులు ఉన్నారు. ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తామని పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటి ఊసే లేదు. దీంతో, నిరుద్యోగులు చాలామంది బెంగళూరు, చెన్నయ్ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. జగన్ హామీ నెరవేర్చకపోవడంతో తమ బాధను ఓటు రూపంలో వెళ్లగక్కేందుకు ఛార్జీలుపెట్టుకుని మరీ అక్కడి నుంచి వచ్చి టిడిపికి ఓటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

అధికార బలాన్నంతా ఉపయోగించినా...

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర నియోజకవర్గంలో వైసిపి ప్రలోభాలతోపాటు, అధికార యంత్రాంగాన్ని ఈ ఎన్నికల్లో ఉపయోగించినా నిరుద్యోగులు, ఉద్యోగులూ వ్యతిరేక తీర్పు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి ద్వారా అటు ఉపాధ్యాయ, ఇటు పట్టభద్ర ఓటర్లను తనకు అనుకూలంగా మార్చుకునేందు వైసిపి ప్రయత్నించింది. విద్యార్థి, యువజన నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఎన్నికల సంఘం ఆయనను ఆ నియోజకవర్గం పరిధిలో అడుగు పెట్టవద్దని ఆదేశించింది. ఓటర్లకు డబ్బుల పంపిణీ అంశంపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ జరుపుతున్న సమీక్ష వీడియో సైతం బయటకు వచ్చింది. అధికార వైసిపి తన అధికార బలాన్ని వినియోగించి ఓటర్లను ప్రలోభపెట్టినా ఫలితం లేకపోయిందనే చర్చ జరుగుతోంది.

డిక్లరేషన్ ఇవ్వకుండా ఒత్తిళ్లు

- కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఫలితాల్లో టిడిపి అభ్యర్థి బి రామ్‌గోపాల్ రెడ్డి గెలిచిన డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నిలిపివేశారని టిడిపి అధినేత చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు శనివారం లేఖ రాశారు. అధికార పార్టీ అనుచిత చర్యలకు దిగిందని పేర్కొన్నారు. రామ్‌గోపాల్ రెడ్డి గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఆయన కార్యాలయం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.

ఎలక్షన్ కమిషన్‌కు వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అనంతపురం కర్నూలు, కడప పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల కౌంటింగ్‌ను మరోసారి చేపట్టాలని అధికార వైసిపి శనివారం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే సిఇఒకు మరో లేఖ రాసింది. కౌంటింగ్‌లో అక్రమాలు జరిగాయని, వైసిపి అభ్యర్థి బ్యాలెట్లు టిడిపి అభ్యర్థికి వేశారని, రీకౌంటింగ్ నిర్వహించాలని కోరింది. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు. ఈ ఫిర్యాదుకు ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి రాసిన లేఖను జతపరిచారు.

నిండా ముంచిన వాన

(మొదటిపేజీ తరువాయి)

వర్షానికి మొక్కజొన్న పంట దెబ్బతింది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిశాయి. వీరఘట్టం మండలంలో అరటి పంట నేలమట్టమైంది. సీతంపేట, మక్కువ, సాలూరు, రామభద్రపురం బొబ్బిలి, గరివిడి, చీపురుపల్లి, విజయనగరం బాడంగితెర్లాం, మెరకముడిదాం, లక్క వరపుకోటలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో రోజంతా వర్షం పడింది. వర్షానికి డుంబ్రిగుడలో ఎన్‌హెచ్ 516 రోడ్డు బురద మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో భారీ వర్షం కురిసింది. కేడీపేట, నర్సీపట్నం రోడ్డు మార్గంలో భారీ చెట్టు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులకు కోటవురట్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విశాఖలో చిరు జల్లులు పడ్డాయి. కృష్ణా జిల్లా వీరులపాడు మండలంలో 950 ఎకరాల్లో మిర్చి, 1100 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. విజయవాడ రూరల్ మండలంలో మామిడి నేలరాలాయి. శ్రీకాకుళంలో పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది.

రైతులకు మరిన్ని పథకాలు

యువగళంలో నారా లోకేష్

ముఖాముఖి నిర్వహిస్తున్న నారా లోకేష్

ప్రజాశక్తి-తనకల్లు

టిడిపి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలను అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తామని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం 46వ రోజు శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో ప్రవేశించింది. చీకటిమానిపల్లిలో బస చేసిన ప్రాంతం నుంచి పాదయాత్ర మొదలై తనకల్లు, నల్లచెరువు మండలాల పరిధిలో కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువత లోకేష్‌కు స్వాగతం పలికారు.

తనకల్లు మండలం గంగసానిపల్లి వద్ద టమోటా రైతులతో ముఖా3ముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి హయాంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.111 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. అదే సమయంలో ఎన్నికలు రావడంతో ఈ పనులు మూలన పడ్డాయన్నారు. 2024లో టిడిపి అధికారంలోకి రాగానే శ్రీ సత్యసాయి జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు మరిన్ని సబ్సిడీ రుణాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఎరువులు సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అత్తార్ చాంద్‌బాషా, తిప్పేస్వామి, తెలుగు యువత నాయకులు ఎస్.బాబ్జాన్, ఎంఎస్.రాజు పాల్గొన్నారు.

అవినాష్‌ను కాపాడటానికే ఢిల్లీకి సిఎం

- టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిని కాపాడటానికే అని టిడిపి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు విమర్శించారు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఢిల్లీ వెళ్తే ఆ విషయం చెప్పడానికి ఆర్థికశాఖ మంత్రి బుగ్గనకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఆ పార్టీ ఎమ్మెల్యేలు కె అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో జరిగే బడ్జెట్ సమావేశాల కంటే సిఎంకు ఢిల్లీ పర్యటన ముఖ్యమా? అని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్యకేసు నుంచి బయటపడటానికే వెళ్లారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్లానని సిఎం చెప్పగలరా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలో ఎవరితో ఏం మాట్లాడారో, రాష్ట్రానికి ఎన్ని నిధులు సాధించారో, ఏ సమస్యల్ని పరిష్కరించారో ఎందుకు ధైర్యంగా బయటకు చెప్పడం లేదని నిలదీశారు.

వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచాలి

- ఎపి రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు ఏమాత్రం చాలవని, రివైజ్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టి వ్యవసాయ, అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంచకుంటే రైతులు, కౌలు రైతులను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ.. వ్యవసాయం అనుబంధ రంగాలకు కలిపి బడ్జెట్‌లో రూ.41,432 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే రూ.రెండు వేల కోట్లు తక్కువ కేటాయించారని చెప్పారు. ధరల స్థిరీకరణ నిధికి బడ్జెట్ కేటాయింపులు చూపుతున్నా ఆచరణలో రైతులకు ప్రయోజనం కలగడం లేదన్నారు. విపత్తు సహాయ నిధిపై ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ, కేశవరావు మాట్లాడుతూ.. ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్ కేటాయింపులు ఏమాత్రం చాలవన్నారు. 32 ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70 శాతం వ్యవసాయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎటువంటి కేటాయింపులూ చేయలేదన్నారు.

ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం

- ఎమ్మెల్సీలు రవీంద్ర, సాబ్జీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని శాసన మండలిలో వైసిపి సభ్యులు రవీంద్రబాబు, పిడిఎఫ్ సభ్యులు సాబ్జీ డిమాండ్ చేశారు. 2013 నుంచి ఇప్పటి వరకు సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి సభ్యులు అడిగిన ప్రశ్న ప్రస్తావనకు వచ్చింది. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులను ఎస్‌సిలకే ఉపయోగించాలనే నిబంధన అమలు కావడం లేదని సాబ్జీ, రవీంద్రబాబుతోపాటు పిడిఎఫ్ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, టిడిపి సభ్యులు నారాయణ రెడ్డి అన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, నాడు-నేడు కోసం ఈ నిధులను కేటాయించడం కాదని పండుల అన్నారు. ఎస్‌సి కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేటాయించాలని చెప్పారు. జనాభా ప్రాతిపదికన సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని, అలా జరగడం లేదని సాబ్జీ, కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జనాభాకు అనుగుణంగా కేటాయించాలని కోరారు. టిడిపి సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడం లేదని, ఈ నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. వైసిపి సభ్యులు ఎం అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్‌సి కాలనీల్లో శ్మశానాలు సమస్య ఉందని, సబ్‌ప్లాన్ నిధులు ఉపయోగించి శ్మశానాల కోసం స్థలాలు కేటాయించాలని కోరారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల కోసం నిధులు కేటాయిస్తున్నామని, ఇది కూడా ఎస్‌సిలకు కేటాయించడమే కదా? అని అన్నారు. మంత్రి సమాధానంపై సభ్యులంతా అసంతృప్తి వ్యక్తం చేశారు.

టిడిపి బలం పెరిగిందనడం హాస్యాస్పదం : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పట్టభద్రుల నియోజకవర్గాల గెలుపుతో టిడిపి బలం పెరిగిందనడం హాస్యాస్పదమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల ఫలితాలపై సజ్జల శనివారం మీడియాతో మాట్లాడారు. పట్టభద్రుల కౌంటింగ్ కేంద్రాల్లో గందరగోళం నెలకొందన్నారు. ఓట్ల బండిల్‌ను మార్పులు చేసి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ అవకతవకలపై ఇసికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ ఫలితంతో ఏదో జరిగిపోతుందని ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు వేసింది సమాజంలో ఒక చిన్న సెక్షన్ మాత్రమేనని అన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రం మొత్తాన్ని ప్రతిబింబించేవి కావన్నారు. టిడిపికి పడిన ఓటు వారివి కావని, పిడిఎఫ్ ఇతర వామపక్షాలకు చెందిన ఓట్లని అన్నారు. ఈ మాత్రం దానికి టిడిపి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ సంక్షేమ పథకాల పరిధిలో పట్టభద్రుల సంఖ్య చాలా తక్కువ ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కోటాలో టిడిపికి సంఖ్యాబలం లేకపోయినా పోటీ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ తరహా ఇక్కడ ప్రయోగాలకు టిడిపి సిద్ధమవుతున్నట్లుగా ఉందన్నారు. వైసిపిని ఉపాధ్యాయులు బాగా ఆదరించారని తెలిపారు. ఈ విజయం తమకు పెద్ద విజయమని అన్నారు.

మహిళా సాధికారత ఏదీ? : ఐద్వా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మహిళా సాధికారత లేదని ఐద్వా రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభావతి, డి రమాదేవి ప్రకటన విడుదల చేశారు. సిఎం మాటలకు చేతలకు సంబంధం లేదని బడ్జెట్ నిరూపించిందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమంలో గతేడాదితో పోలిస్తే రూ.500 కోట్లు తక్కువ కేటాయించారని పేర్కొన్నారు. అమ్మఒడి రూ.6,500 కోట్లతో నడుస్తోందని, ఒక బిడ్డకు మాత్రమే ఇస్తున్నారని, రెండో బిడ్డకు కూడా ఇవ్వాలని కోరారు. రేషన్ బియ్యం సబ్సిడీ తగ్గించారని పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి నుండి రైతులకు ఏనాడూ న్యాయం జరగలేదని అన్నారు. ఇటీవల జరిగిన సర్వేలో అత్యధిక మంది మహిళలు రుణభారంతో కుంగిపోతున్నారని తేలిందన్నారు. వారిని రుణ విముక్తి చేసే పథకాలు ఏవీ లేవని తెలిపారు. కోటి మంది మహిళలకు రూ.1000 కోట్లు రుణమాఫీ కింద ఇచ్చి అంతకు మించి ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం, మత్తుమందులు, ఫోర్న్ వీడియోలతో పెరుగుతున్న హింసను నివారించేందుకు ఎటువంటి ప్రణాళికా లేకుండా బడ్జెట్ పెట్టారని తెలిపారు.

వర్మపై చర్యలు తీసుకోవాలి

మహిళల పట్ల ఏ మాత్రమూ గౌరవం లేకుండా వ్యవహరించే రాంగోపాల్ వర్మపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అటువంటి వ్యక్తులతో విశ్వవిద్యాలయాల్లో సమావేశాలు నిర్వహించేవారిపైనా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

మండల స్థాయిలో లైజనింగ్ అధికారులు

- స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలి
- పాలకొండ ఎమ్మెల్యే కళావతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాలకు సంబంధించి లోపాలను సరిదిద్దేందుకు మండల స్థాయిలో లైజనింగ్ అధికారులను ఏర్పాటు చేయాలని పాలకొండ ఎమ్మెల్యే కళావతి శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. శాసనసభలో శనివారం అసెంబ్లీలో గిరిజన సంక్షేమంపై డిమాండ్లు, గ్రాంట్లుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా డిఎస్‌సి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో నైట్ వాచ్‌మెన్‌లను నియమించారని, మహిళల హాస్టల్స్‌కు నైట్ వాచ్‌మెన్‌లు లేరని సభ దృష్టికి తెచ్చారు. తక్షణమే మహిళా హాస్టల్స్‌లో నైట్ వాచ్‌మెన్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. 1/70, పీసా చట్టాన్ని పటిష్టపరచాలని, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు పదో తరగతి తర్వాత విద్యార్థులను ఏ కళాశాలలో చేర్చాలి? ఉద్యోగాల ఖాళీల్లో నియామకాలకు సంబంధించి ఏయే కోర్సులు చదువుకోవాలనే అంశాలపై ఐటిడిఎ స్థాయిలో కానీ, లేక నియోజకవర్గ స్థాయిలో వీలుగా స్టడీసర్కిల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సింగిల్ విండో ద్వారా వేగంగా అనుమతులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో రూ.13,11,468.19 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు 386 సంస్థలు ముందుకు వచ్చాయని, వీటి ద్వారా 6,07,373 మందికి ఉపాధి లభించనుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. శాసనసభలో శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-పెట్టుబడులు-యువతకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వంతో పారిశ్రామిక వేత్తలు, సంస్థలు కుదుర్చుకున్న ఒప్పందాల అమలును 2024 మార్చిలోగా కార్యరూపం దాల్చేందుకు సింగిల్ విండో విధానం ద్వారా పారిశ్రామిక వేత్తలకు అనుమతులిస్తున్నామన్నారు.

11 లక్షల మందికి రూ.700 కోట్లు

- విద్యాదీవెనపై ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

విద్యాదీవెన నాలుగో విడత కార్యక్రమంలో 11 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.700 కోట్లను ప్రభుత్వం జమచేస్తోందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాదీవెన కార్యక్రమం ద్వారా నగదు జమ చేస్తారని చెప్పారు.

విజయవాడలో సోనీ సర్వీస్ సెంటర్ ఆధునీకరణ

విజయవాడ : విజయవాడలోని టీచర్స్ కాలనీలో ఉన్న అల్ఫా కస్టమర్ సర్వీసింగ్ సెంటర్‌ను ఆధునీకరించినట్లు సోని ఇండియా తెలిపింది. దేశ వ్యాప్తంగా 20 నగరాల్లో లెన్స్, కెమెరా సర్వీసింగ్ సేవలను అందిస్తున్నామని, అందులో విజయవాడ ఒక్కటని సోని ఇండియా కస్టమర్ సర్వీస్ సెంటర్ నేషనల్ హెడ్ విశాల్ మధూర్ పేర్కొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కోడూరు బ్రాంచి : కోడూరు, కృష్ణా జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడూరు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత 1) శ్రీ అప్పికట్ల అంకారావు,** తండ్రి : ఎ. వెంకట నారాయణ, డి.నెం. 1-304, 1వ వార్డు, కోడూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521328. **2) శ్రీ అప్పికట్ల వెంకట రమణ,** తండ్రి : ఎ. వెంకట నారాయణ, డి.నెం. 1-304, 1వ వార్డు, కోడూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521328. **3) శ్రీ కోట సుబ్బారావు,** తండ్రి : కె. నాగేశ్వరరావు, 4-171, మెయిన్ రోడ్డు, నక్కావాని దరి, లింగారెడ్డిపాలెం, కృష్ణా జిల్లా, ఎపి - 521328 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,38,254.43/- (అక్షరాలా రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల యాభై నాలుగు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 07-12-2022** న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది. 13-03-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,38,254.43/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ అప్పికట్ల అంకారావు, తండ్రి : ఎ. వెంకటనారాయణ గారి పేరిట కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్ రిజిస్ట్రార్, కోడూరు గ్రామం & మండలం, పాత డి. నెం. 1-364, వార్డు నెం. 1, ఆర్.ఎస్.నెం. 457-4 వద్ద 291 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** పంట కాలువ, **దక్షిణం :** 20 లింకుల వెడల్పు కార్ట్ ట్రాక్, **పడమర :** కటికల గంగారావు గారి బిల్డింగ్ (డాక్యుమెంట్ ప్రకారం సంకా హనుమ సాంబశివరావు గారిది) **ఉత్తరం :** అయ్యప్ప స్వామి గుడి (డాక్యుమెంట్ ప్రకారం బడె రామారావు గారిది)

తేది : 13-03-2023 సం/- అధీకృత అధికారి,
స్థలం : కోడూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కోడూరు బ్రాంచి : కోడూరు, కృష్ణా జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడూరు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత 1) శ్రీ అద్దంకి శ్రీనివాసరావు,** తండ్రి : నాంచారయ్య, 7-125, మెరకగౌడపాలెం, కోడూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521328. **2) శ్రీమతి అద్దంకి లంకమ్మ,** భర్త : అద్దంకి శ్రీనివసరావు, 7-125, మెరకగౌడపాలెం, కోడూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521328. **3) శ్రీ వీరంకి నాగరాజు,** తండ్రి : వి. రాంబాబు, కోడూరు, కృష్ణా జిల్లా, ఎపి - 521328 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 7,91,806/- (అక్షరాలా ఏడు లక్షల తొంభై ఒక్క వేయి ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 04-11-2022** న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది. 13-03-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 7,91,806/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్ రిజిస్ట్రార్, కోడూరు గ్రామం & మండలం, డోర్ నెం. 7-125, వార్డు నెం. 7, ఆర్.ఎస్.నెం. 663-1 వద్ద 484 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము (ఎకరా 0.10 సెంట్లు) అందలి నిర్మించిన ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనము. **హద్దులు : తూర్పు :** యద్దనపూడి గోపాలకృష్ణ గారి వెట్ ల్యాండ్, **దక్షిణం :** బి షెడ్యూలు స్థలము శ్రీ అద్దంకి రాధాకృష్ణ గారికి చెందినది, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** అద్దంకి గాంధీగారికి చెందిన డి-షెడ్యూలు ఆస్తి.

తేది : 13-03-2023 సం/- అధీకృత అధికారి,
స్థలం : కోడూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పోరేట్ కార్యాలయం: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, చెన్నై, టిఎన్-600 002

స్వాధీనత ప్రకటన
(సెక్యురిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, కంపెనీల చట్టం, 1956 కింద మరియు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ -2 (20) మరియు బ్యాంకింగ్ కంపెనీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 కింద సెక్షన్ 5 సి యొక్క అర్థంలో విలీనం చేయబడింది, నమోదిత కార్యాలయం 4వ అంతస్తు, ఫేజ్-II, స్పెన్సర్ ప్లాజా, 769, అన్నాసలై, చెన్నై-600 002, మరియు ఇండిఇయాలోని వివిధ ప్రదేశాలలో ఉన్న శాఖ కార్యాలయాలు, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు 12.12.2022 తేదిన డిమాండ్ నోటీసు జారీ చేశారు. పిలువబడిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తనాఖదారులు 1. మెసెర్స్. వంశి కాటన్, దీని మేనేజింగ్ పాట్నర్ ద్వారా ప్రాతినిధ్యం, శ్రీ. రమేష్‌బాబు అమిరినేని, 2. శ్రీ. రమేష్‌బాబు అమిరినేని, 3. శ్రీ. పోతూరి రాజేంద్ర నాయుడు, 4. శ్రీ.నలం హైమవతి మరియు 5. శ్రీ.రాం ప్రసాద్ నలం, నోటీసు పేర్కొన్న మొత్తాన్ని చెల్లించేందుకు ఉన్న రూ.2,95,13,002/- (రెండు కోట్ల తొంభై ఐదు లక్షల పదమూడు వేల రెండు రూపాయలు మాత్రమే) 01.12.2022 నాటికి సదరు నోటీసు తేది నుండి 60రోజులలోపట ఒప్పందా(ల) ప్రకారం తదుపరి వడ్డీ, జరిమాన వడ్డీ, చార్జీలు, వ్యయాలు వగైరాతో చెల్లించాలని పేర్కొనడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్థిని స్వాధీనపరుచుకోవడమైనదని ప్రత్యేకించి ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు/హామీదారులు/తనాఖదారులు మరియు సాధారణ ప్రజానీకానికానికి ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ అస్సెట్‌లు విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/హామీదారులు/తనాఖదారులు శ్రద్ధ వహించవలసిందిగా కోరుచున్నాము.

ప్రత్యేకంగా రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/హామీదారులు/తనాఖదారులు మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమైమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు రుణగ్రహీత(లు) మరియు దానిపిమ్మట వడ్డీ నుండి మిగిలిన మొత్తానికి ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు లోబడి ఉండాలని తెలపడమైనది.

స్థిరాస్తుల వివరణ

ఆస్థి-I: రెసిడెంషియల్ ఆస్తి యజమాని శ్రీ. అమిరినేని రమేష్‌బాబు: సేల్ డీడ్ ప్రకారం నం.1015/2010: గుంటూరు మున్సిపల్ పరిధిలోని గుంటూరు జిల్లా, (పాత) గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు విద్యానగర్ వద్ద ఉన్న బేరింగ్ పరిధిలో 1110 చ.గజాలు. లేదా 928.07 చ.మీటర్లు. కొరిటేపాడు గ్రామంలో డో.నం.17బి, తో పాటు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ బేరింగ్ డో.నం.4-5-18/1, మూల్యాంకనం నం.5881/25 హద్దులు: ఆస్తి వైపు నాలుగు మూలలు: ఉత్తరం: మందూరి వెంకటేశ్వరు మరియు ఎడ్లపాటి వసుంధరాదేవి కి చెందిన ఆస్తి, దక్షిణం: డా॥పి. లక్ష్మణరావుకు చెందిన ఆస్తి, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: కంతేటి స్వర్ణ కుమారికి చెందిన ఆస్తి, ఫ్లాట్ నం.104 యొక్క షెడ్యూల్: గుంటూరు మున్సిపల్ పరిధిలోని గుంటూరు జిల్లా, (పాత) గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు "సత్య సాయి ఎన్‌క్లేవ్" లో గ్రౌండ్ ఫ్లోర్, బేరింగ్ ఫ్లాట్ నం.104లో 3 బెడ్‌రూం ఫ్లాట్ (ఇంటీరియర్ వర్దు లేని స్కెలిటన్) అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే 55 చ.గజాలు. లేదా 45.99 చ.మీటర్లు. బయటకు 1110 చ.గజాలు. (లేదా) 928.07 చ.మీటర్లు. తో కలిపి కొలిచే 1900 చ.అడుగులు. తో పాటు కామన్ ఏరియా తో స్టిల్ట్ ఫ్లోర్ లో ఒక కార్ పార్కింగ్ తో దానిపై అన్నీ ప్రస్తుత మరియు భవిషత్తు నిర్మాణాలు. సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్. తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. మరియు అన్నీ సౌలభ్యాలు/దానికి సంబంధించిన మామూలు హక్కులు.

ఆస్తి 2: అంశం 1: రెసిడెన్షియల్ ఆస్తి యజమాని శ్రీ. నలం రామ్‌ప్రసాద్ : గుంటూరు జిల్లా (ల్యాండ్ మార్క్: కరెంట్ ఆఫీసు వద్ద, పొన్నూరు రోడ్డు), గుంటూరు ఉపజిల్లా, పాత గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు బేరింగ్ డో.నం.981/1, కవరింగ్ పరిధిలో 4.56 ఎకరాలు, మరియు దీని బయట కవరింగ్ పరిధిలో 2904 చ.గజాలు. మరియు దీని పడమర వైపు బయటకు విస్తీర్ణం 517.3 చ.గజాలు. లేదా 446.42 చ.మీటర్లు. ఖాళీ సైట్. సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు: (3454 1998) ఉత్తరం: దామర్ల సత్యనారాయణ ద్వారా ఇతరులకు విక్రయించబడిన **స్థలం, దక్షిణం:** కేమంశెట్టి వెంకటయ్య యొక్క స్థలం, తూర్పు: విక్రేత ద్వారా హైమవతికి విక్రయించబడిన ఆస్తి, పడమర: రవి సుబ్బయ్య యొక్క స్థలం, అంశం 2: రెసిడెన్షియల్ ఆస్తి యజమాని శ్రీమతి. నలం హైమవతి : గుంటూరు జిల్లా (ల్యాండ్ మార్క్: కరెంట్ ఆఫీసు వద్ద, పొన్నూరు రోడ్డు), గుంటూరు ఉపజిల్లా, పాత గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు బేరింగ్ డో.నం.981/1, కవరింగ్ పరిధిలో 4.56 ఎకరాలు, మరియు దీని బయట కవరింగ్ పరిధిలో 2904 చ.గజాలు. మరియు దీని తూర్పు వైపు సైట్ కవరింగ్ పరిధిలో 2386.6 చ.గజాలు. లేదా 2052.47 చ.మీటర్లు. ఖాళీ సైట్. సదరు ఆస్తి యొక్క నాలుగు మూలలు: ఉత్తరం: దామర్ల సత్యనారాయణ ద్వారా ఇతరులకు విక్రయించబడిన స్థలం, దక్షిణం: కేమంశెట్టి వెంకయ్య యొక్క **స్థలం, తూర్పు:** బైపాస్ రోడ్డు యొక్క సైట్, పడమర: విక్రేత ద్వారా రామప్రసాద్‌కు అమ్మబడిన స్థలం. ఖాళీ సైట్ పై రెండు షెడ్యూలు ఒక ప్లాట్ అందులో కలపబబడిన కవరింగ్ మొత్తం పరిధిలో 2904 చ.గజాలు. మాత్రమే.

గమనిక: ఆస్తి నం.2-అంశం నం.లు. 1 మరియు 2- అందులో జాతీయ రహదారుల విస్తర్ణ సమయంలో 338.46 చ.గజాల భూమిని సేకరించారు.

తేది: 17.03.2023 ఆధీకృత అధికారి, (ఎమ్ఎస్ఎమ్ఇ)
ప్రదేశం: గుంటూరు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

కొనుగోళ్లలో నాన్చుడు

- ఇదిగో అదిగో అంటూ 20 రోజులుగా కాలయాపన
- వర్షాలకు దొరికిపోయిన ధాన్యం రైతులు
- నానాపాట్లు పడుతున్న అన్నదాతలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

బూర్జ మండలం అల్లెనకు చెందిన 20 మంది రైతులు 850 ధాన్యం బస్తాలను గ్రామానికి చెందిన గెడ్డ పొలంలో నిల్వ చేశారు. ప్రభుత్వానికి ధాన్యం ఇచ్చేందుకు పలుమార్లు ఆర్‌బికెను సంప్రదించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని, వచ్చాక కొనుగోలు చేస్తామని అధికారులు వారిని తిప్పి పంపారు. ఒకరిద్దరు మిల్లర్లను కలిసి కొనుగోలు చేయాలని రైతులు ప్రాధేయపడినా బస్తాకు అదనంగా ఐదారు కేజీలు ఇస్తేనే కొంటామని చెప్పడంతో తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ప్రభుత్వం ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అంతలోనే అకాల వర్షాలతో పొలంలోని ధాన్యాన్ని ఇళ్లకు తరలించేందుకు నానాపాట్లు పడుతున్నారు. బస్తాకు రూ.30 చెల్లించి ట్రాక్టర్‌పై తరలించారు.

బూర్జ మండలం అల్లెనలో పొలం నుంచి ఇళ్లకు ధాన్యం తరలిస్తున్న రైతులు

-అదే మండలం కిలంత్రి గ్రామానికి చెందిన ఆర్.సన్యాసి అనే రైతు మూడెకరాల్లో వరి పండించారు. సుమారు 110 బస్తాల దిగుబడి వచ్చింది. రైతు భరోసా కేంద్రానికి తిరిగినా ప్రయోజనం లేకపోయింది. నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక వర్షాలకు తడిచిపోతాయనే ఉద్దేశంతో బస్తా (80 కేజీలు) ధాన్యాన్ని రూ.1350 చొప్పున దళారులకు అమ్ముకున్నారు.

ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పూర్తయిందంటూ గత నెల 27 నుంచి ప్రభుత్వం కొనుగోళ్లు నిలిపివేసిన తర్వాత రైతుల పడుతున్న పాట్లు ఇవి. శ్రీకాకుళం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ఇప్పటివరకు 33,89,334 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. లక్ష్యం పూర్తయిందంటూ గత నెల 27వ తేదీతో కొనుగోళ్లు నిలిపేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, కృష్ణా, గుంటూరు తదితర అపరాలు సాగు చేస్తున్న ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు ఉండిపోయాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిదులను కలిసి రైతులు కలిసి తమ గోడు వినిపించుకున్నారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడితో పలు జిల్లాలకు స్వల్పంగా లక్ష్యాలను ప్రభుత్వం పెంచింది. కృష్ణా జిల్లాకు 94 వేల టన్నుల వరకూ అనుమతి ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో అదనంగా 50 వేల టన్నుల కొనుగోలుకే అంగీకరించింది.

కొనుగోళ్లలో మరింత జాప్యం

ధాన్యం కొనుగోళ్లలో మరింత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాలు ఒకవైపు పడుతుంటే కొనుగోళ్లు ప్రారంభించాల్సిన అధికారులు ఇప్పుడు లెక్కలు వేస్తున్నారు. గ్రామాల్లో ఏయే రైతుల దగ్గర ఎంత మేర ధాన్యం ఉందో ఆర్‌బికెల వారీగా వివరాలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. వివరాలు వచ్చిన తర్వాతే కొనుగోలు చేస్తామని చెప్తున్నారు. ఎన్నికల విధులకు వ్యవసాయశాఖ అధికారులు కొందరు వెళ్లడంతో కొన్ని మండలాల్లో వివరాలు సేకరించే పరిస్థితి లేకపోవడంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.

కొనుగోళ్లలో జాప్యంతో నష్టపోయిన రైతులు

పలు జిల్లాల్లో అదనంగా కొనుగోళ్లకు ఆలస్యంగా అనుమతివ్వడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో, లేదోనన్న ఆందోళనతో ధాన్యం వ్యాపారులకు, దళారులకు రైతులు తమ ధాన్యం అమ్ముకున్నారు. బస్తాను రూ.1300 నుంచి రూ.1400కే ఇచ్చేశారు. అదే ప్రభుత్వానికి అమ్మితే రూ.1632 వచ్చేది. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల టన్నుల వరకు బయట వ్యాపారులకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కొనుగోళ్లను ఆపేసిన నాటికి జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉండిపోయింది. ప్రభుత్వం అనుమతి వచ్చిన 50 వేల టన్నుల సేకరణ జరిగినా రైతుల వద్ద ఇంకా లక్ష మెట్రిక్ టన్నులు ఉండిపోనుంది.

ఆ రెండు జిల్లాల్లో కొనుగోళ్లు లేనట్టే...

పార్వతీపురం మన్యం జిల్లాలో 4.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా, 3.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 2.32 లక్షల మెట్రిక్ టన్నులతో సరిపుచ్చింది. విజయనగరం జిల్లాలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినా 3.42 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసింది. రెండు జిల్లాల్లో అదనంగా ఒక్క టన్ను కూడా కొనుగోలుకు అవకాశం ఇవ్వలేదు.

బిల్లులన్నీ వచ్చే ఏడాదికే

- బదలాయింపునకు 25 వరకు గడువు
- ఆ తరువాత లాప్స్ అయినట్టేనట
- పెండింగ్ బిల్లుల మొత్తం భారీగానే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కొద్ది రోజుల్లో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో పెండింగ్‌లోని బిల్లులను వచ్చే ఏడాదికి బదలాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానంగా నిర్మాణ రంగానికి సంబంధించిన కాంట్రాక్టర్లు, పనుల బిల్లులను కొత్త ఆర్థిక సంవత్సరానికి మార్పు చేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం నిధుల లేమి కారణంగా రూ.వేల కోట్లు విలువ గల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. చెల్లింపులకు నోచుకోని బిల్లులను వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్పు చేసేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు విధించారు. అన్ని శాఖలూ ఈ గడువులోగా తమ బిల్లుల వివరాలు సమర్పించాలని, ఆర్థికశాఖ పేర్కొన్నట్లు సమాచారం. ఆ తరువాత వచ్చిన బిల్లులను అంగీకరించబోమని అధికారులు చెప్పినట్లు తెలిసింది. వివరాలు సమర్పించని బిల్లులు రద్దయిపోయినట్టేనని, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డిపాజిట్లు కూడా భారీగానే ప్రభుత్వం వద్ద ఉన్నాయి. వాటిని కూడా చెల్లించే పరిస్థితి లేకపోవడంతో ఆ మొత్తాన్నీ వచ్చే ఆర్థిక సంవత్సరానికి బదలాయించాలని నిర్ణయించారు. వచ్చే ఏడాదికి బదలాయించే అన్ని రకాల బిల్లుల మొత్తం రూ.30 వేల కోట్లకుపైగానే ఉంటాయని ఓ అధికారి వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి

- ఎపిఎంఎస్ఆర్‌యు కౌన్సిల్ సమావేశాల్లో వక్తలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్ (పశ్చిమగోదావరి జిల్లా)

సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ వైద్య రంగం, ప్రభుత్వ మందులు, ఔషధ సంస్థలను బలోపేతం చేయాలని వక్తలు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ (ఎపిఎంఎస్ఆర్‌యు) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి కోటేశ్వరరావు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ చైర్మన్ డాక్టర్ గోపాల్‌రాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పేరిట కార్పొరేట్ ఆస్పత్రులకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని, ఆ నిధులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఐదున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మిక, కర్షకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తోందని, పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సీమాంధ్ర డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి కృష్ణమూర్తి మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్‌తో తమకున్న సంబంధాలను వినియోగించుకుని నకిలీ మందులను అరికడతామని తెలిపారు. ఎఫ్ఎంఆర్ఎఐ ఆలిండియా నాయకులు భట్టాచార్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆరోగ్య రంగంపై ఐదు శాతం కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ మందులు, వాటి పరికరాలపై పన్నులు ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వరంగ మందుల కంపెనీలను బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ శిరీష్‌కుమార్, నేతలు ఎస్ శ్రీనివాస్, కెఎంఎస్ చంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్, జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు, బి ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె క్రాంతిబాబు, మెడికల్ సేల్స్ అండ్ రిప్స్ నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న డాక్టర్ గోపాల రాజు

మాటలెక్కువ.. కేటాయింపులు తక్కువ

- ప్రజానాట్యమండలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్లో సాంస్కృతిక రంగంపై మాటలు ఎక్కువగా ఉన్నాయని, నిధుల కేటాయింపు మాత్రం తక్కువగా ఉందని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి మంగరాజు, ఎస్ అనిల్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. సాంస్కృతిక రంగానికే రూ.వెయ్యి కోట్లు అవసరం అని భావిస్తుండగా, యువజన పర్యాటక రంగాలతో కలిపి రూ.291 కోట్లు కేటాయించడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ కేటాయింపులోనూ సాంస్కృతిక రంగానికి ఎంత కేటాయించారో నిర్ధిష్టత లేదని పేర్కొన్నారు.

కరోనా వల్ల తీవ్రంగా నష్టపోయిన కళాకారులను ఆదుకునే ప్రత్యేక ప్యాకేజీ లేదని, కొత్త వారికి పింఛన్ల ఊసు, పాత బకాయిల మాటే లేదని తెలిపారు. కళాకారులకు, కళా సంస్థలకు, నాటక సమాజాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల ప్రస్తావన లేదని, ప్రభుత్వానికి సాంస్కృతిక విధానం కూడా కనిపించడం లేదని తెలిపారు.

భారత వృద్ధి 6 శాతం లోపే

- ఒఇసిడి అంచనా

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24)లో భారత వృద్ధి రేటు ఆరు శాతం దిగువనే చోటు చేసుకోనుందని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) అంచనా వేసింది. ద్రవ్య పరపతి కఠిన నిర్ణయాలు, ఆర్థిక వ్యవస్థ రికవరీ వల్ల తర్వాతి ఏడాది 2024-25లో 7 శాతం పెరుగొచ్చని ఒఇసిడి తన 'ఫ్రాగిల్ రికవరీ'లో పేర్కొంది. ప్రస్తుత మార్చితో ముగియనున్న ఏడాదిలో 6.9 శాతం పెరుగదలను అంచనా వేసింది. గత మూడు త్రైమాసికాలుగా దేశ జిడిపి క్రమంగా పడిపోతున్న విషయం తెలిసిందే. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో ఏకంగా 4.4 శాతానికే పరిమితమయ్యింది. సెప్టెంబర్ త్రైమాసికంలో 6.3 శాతంగా, జూన్ త్రైమాసికంలో 13.5 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే.

ఇడి విచారణకు హాజరుకాని ఎంపి మాగుంట

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఇడి విచారణకు వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరుకాలేదు. మనీల్యాండరింగ్ వ్యవహారంలో ఈ నెల 18న విచారణకు హాజరుకావాలని మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈ నెల 16న ఇడి నోటీసులిచ్చింది. శనివారం ఇడి ముందుకు రావాల్సి ఉండగా.. ఎంపి మాగుంట విచారణకు దూరంగా ఉన్నారు. ఆయన అన్న కుమారుడుకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో చెన్నై వెళ్లినట్లు తెలిసింది. ఈ కారణంగా విచారణకు హాజరుకాలేక పోతున్నట్లు ఇడి అధికారులకు మాగుంట సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. మరో రోజు విచారణకు వస్తానని అందులో పేర్కొన్నట్లు సమాచారం. అయితే మాగుంట విజ్ఞప్తిపై ఇడి కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన లేదు.

మాగుంట రాఘవకు ఈ నెల 28 వరకు కస్టడీ పొడగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో వైసిపి ఎంపి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 28 వరకు సిబిఐ ప్రత్యేక కోర్టు పొడిగించింది. ఫిబ్రవరి 10న రాఘవరెడ్డిని విచారించిన ఇడి అధికారులు, అనంతరం అదుపులోకి తీసుకున్నారు. తరువాత రోజు ఫిబ్రవరి 11న రాఘవరెడ్డిని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచగా, 10 రోజులు కస్టడీ విధించింది. ఈ గడువు ముగియడంతో అదే నెల 20న కోర్టులో హాజరుపరచగా... 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ జ్యుడీషియల్ కస్టడీ ఈ నెల 4తో ముగియడంతో సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంకె నాగ్ పాల్ మరోసారి 14 రోజుల కస్టడీ పొడగించారు. శనివారంతో ఆ గడువు ముగియడంతో ఇడి అధికారులు రాఘవ రెడ్డిని కోర్టులో హాజరుపరిచారు. ఇడి వాదనలను పరిగణనలోకి తీసుకొన్న న్యాయమూర్తి నాగ్ పాల్ ఈ నెల 28 వరకు రాఘవ రెడ్డి జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న మాగుంట రాఘవరెడ్డి తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ఈ నెల 23న కోర్టు ముందుకు రానుంది.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి మొండిచేయి

- రూ.17,050 కోట్ల ప్రాజెక్టుకు రూ.141.70 కోట్లే కేటాయింపు
- బడ్జెట్‌లో ప్రతి ఏటా ఇదే తంతు
- నిధుల్లేక ముందుకుసాగని భూ సేకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి 2023-24 బడ్జెట్‌లోనూ రాష్ట్ర ప్రభుత్వం అరకొర కేటాయింపులే చేసింది. గతేడాది కన్నా నిధులు తగ్గించింది. దీనినిబట్టి ఉత్తరాంధ్రకు ఎంతో ప్రయోజనం కలిగించే ఈ ప్రాజెక్టు పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతోంది. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగు నీరు, 48 మండలాల్లోని 1037 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ నగర పరిశ్రమల అవసరాలకు నీటిని అందించేందుకు ఉద్దేశించిన రూ.17,050.20 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.141.79 కోట్లునే ప్రభుత్వం కేటాయించింది. ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ప్రధాన కాలువల నిర్మాణానికి 16,043 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ప్రాథమిక అంచనా ప్రకారం భూ సేకరణకు రూ.2,149.67 కోట్లు అవసరం. ప్రాజెక్టు నిర్మాణ పనులకు ముందు సేకరించాల్సిన భూములకు పరిహారం చెల్లించేందుకు నిధులు కేటాయించకపోవడంతో పనులు సాగడం లేదు. దీంతో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 3.25 లక్షల ఎకరాలు, విజయనగరం జిల్లాలో నాలుగు లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో 75 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలగా మారింది.

నిధుల కేటాయింపు ఇలా...

2022-23 బడ్జెట్‌లో రూ.297.50 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో రూ.141.79 కోట్లతోనే సరిపెట్టింది. గతేడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించినా విడుదల చేయలేదు. 2009 ఎన్నికలకు ముందు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రస్తుత అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో సుజల స్రవంతి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.7,214 కోట్లతో సుజల స్రవంతి పనులు పూర్తవుతాయని ప్రభుత్వం అప్పట్లో అంచనా వేసింది. నిధులను విడుదల చేయలేదు. రూ.2,022 కోట్లతో తొలిదశ పనులు చేపట్టేందుకు 2018 నవంబరు 15న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసినా నిధులు మంజూరు కాలేదు. ఇద్దరు ముఖ్యమంత్రులు శంకుస్థాపనా ఈ ప్రాజెక్టు పనులు ఒక్క అడుగూ ముందుకు సాగలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం ప్రస్తుతం రూ.17,050.20 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఫేజ్-1, ఫేజ్-2లో నాలుగు ప్యాకేజీల కింద పనులు పూర్తి చేస్తామని చెబుతున్నా నిధులు మాత్రం కేటాయించడం లేదు. ప్రాజెక్టు పనులకు అవసరమైన 16,043 ఎకరాల్లో ఒక ఎకరానూ ఇంతవరకు సేకరించలేదు. ఈ ప్రాజెక్టుకు అవసరం మేరకు నిధులు మంజూరు చేయాలని, భూసేకరణ, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ఉత్తరాంధ్ర వాసులు కోరుతున్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PANCHUMARTHI ANURADHA**, resident of 1-83/1, PORANKI VILLAGE, PENAMALURU MANDAL – 521137, KRISHNA DISTRICT, ANDHRA PRADESH.

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : BIENNIAL ELECTIONS TO LEGISLATIVE COUNCIL 2023, Andhra Pradesh

Name of Constituency: **A.P. Legislative Council by the Members of Legislative Assembly Constituency**

I PANCHUMARTHI ANURADHA, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble VI Addl. M.M. Court (Mobile Court) cum VI A.J.C.J. VJA	CC NO. 162/2020 In FIR No.722/2019, Penamaluru PS. Date 28-03-2023	For arguments.	U/S 341, 143, 188 r/w 149 of IPC On 24-12-2019 the accused along with other accused formed themselves into unlawful assembly and staged a Dharna on NH 65 (Bandar) road at Poranki centre, Vijayawada by holding watchfires and raising slogans against the Govt. of AP and wrongfully restraint the movements of vehicular traffic and causing annoyance to the public peace and tranquility on the public road by disobeying the orders promulgated U/s.30 Police Act and Sec. 144 Cr.PC proceedings.
2.	Hon'ble Junior Civil Judge, Vuyyuru	CC No. 601/2020 In FIR No. 15/2020, Thotlavalluru PS. Date 03-07-2023	Await summons.	U/s 341, 143, 188 r/w 149 of IPC On 07-01-2020 the accused along with other accused formed themselves into unlawful assembly by TDP workers on Krishna Karakatta, Totlavalluru Village and wrongfully restraint the traffic flow and paid deaf-ear to instructions to quit the place as 30 Police Act and 144 Cr.PC are in force and raising slogans against the Government.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-2
(for political party to publish website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **TELUGU DESAM PARTY**

* Name of Election : BIENNIAL ELECTIONS TO LEGISLATIVE COUNCIL 2023

Name of State/ UT : ANDHRA PRADESH

1	2	3	4		5		
Sl. No.	Name of constituency	Name of candidate	(A) Pending criminal cases		(B) Details about cases of conviction for criminal offences		
			Name of Court, case No. & status of the case(s)	Section of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed.**
1.	A.P. Legislative Council by the Members of Legislative Assembly Constituency	Panchumarthi Anuradha	Hon'ble VI Addl. M.M. Court (Mobile Court) cum VI A.J.C.J. VJA CC NO. 162/2020 In FIR No.722/2019, Penamaluru PS. Date 28-03-2023 For arguments.	U/S 341, 143, 188 r/w 149 of IPC On 24-12-2019 the accused along with other accused formed themselves into unlawful assembly and staged a Dharna on NH 65 (Bandar) road at Poranki centre, Vijayawada by holding watch fires and raising slogans against the Govt. of AP and wrongfully restraint the movements of vehicular traffic and causing annoyance to the public peace and tranquility on the public road by disobeying the orders promulgated U/s.30 Police Act and Sec. 144 Cr.PC proceedings.	NIL	NIL	NIL
			2. Hon'ble Junior Civil Judge, Vuyyuru CC No. 601/2020 In FIR No. 15/2020, Thotlavalluru PS. Date 03-07-2023 Await summons.	U/s 341, 143, 188 r/w 149 of IPC On 07-01-2020 the accused along with other accused formed themselves into unlawful assembly by TDP workers on Krishna Karakatta, Totlavalluru Village and wrongfully restraint the traffic flow and paid deaf-ear to instructions to quit the place as 30 Police Act and 144 Cr.PC are in force and raising slogans against the Government.			

సంపాదకీయం

తోలుబొమ్మలాట

తెలుగు నేలపై ఆబాలగోపాలాన్నీ ఆనందింపజేసి, అన్ని కళారూపాలతోపాటు దీర్ఘకాలం వర్ధిల్లిన కళారూపం- తోలుబొమ్మలాట. ఇది సకల కళా సమన్వితం. లలిత కళలన్నీ ఈ ప్రదర్శనలో మూర్తీభవించి వుంటాయి. దీనిలో కవిత్వం, సాహిత్యం, శిల్ప, చిత్రకళలు తొణికిసలాడుతుంటాయి. కడుపుబ్బ నవ్వించే హాస్యరస ఘట్టాలుంటాయి. లలితకళలన్నిటిలోనూ తోలుబొమ్మలాట ప్రదర్శన కన్నుల పండువగా వుంటుంది. 'ఇంచుక నేర్పు చాలక విహీనత జెందిన నా కవిత్వమున్/ మించు వహించె నీకతన మిక్కిలి, యెట్లన తోలుబొమ్మలన్/ మంచి వివేకి వాని తెరమాటున నుండి ప్రశస్తరీతి నా/ డించిన నాడవే? జనుల డెందము నింపవె' అంటూ భాస్కర శతకంలోని పద్యం నాటి తోలుబొమ్మలాట ప్రశస్తిని చెబుతుంది. 'యంత్రకు డాడించి యవని ద్రోచిన వ్రాలు/ బొమ్మల గతి రథపూగములను' అంటూ బొమ్మలాటల వారు రామాయణంలోని ద్విపదలను పాడేవారని సురవరం ప్రతాపరెడ్డి 'సాంఘిక చరిత్ర'లో వివరించారు. తోలుబొమ్మలాటలను గురించి అనేక శాసనాల్లో ఉదహరింపబడి వున్నట్లు ప్రముఖ రచయిత, చారిత్రకులు చాగంటి శేషయ్య ఒక శాసనాన్ని సైతం బయటపెట్టారు. ఏ దేశంలోనైనా నాటకానికి పూర్వరంగం-వీధి నాటకాలు, చెక్కబొమ్మలు, కొయ్యబొమ్మలు, పేడ బొమ్మలు, లక్క బొమ్మలేననేది చరిత్ర చెబుతోంది. కాళిదాసు, భవభూతి, బాణుడు వంటివారు రాసిన సంస్కృత నాటకాలకు నాంది ఈ కొయ్యబొమ్మలేనని ప్రతీతి. ఈ బొమ్మలకు రంగులద్ది, రంగురంగుల వస్త్రాలు కట్టి, దీపపు స్తంభాల వెలుగులో ఆడిస్తుండేవారు. ఈ బొమ్మలు అనేక చారిత్రక, పౌరాణిక, జానపద కథలకు పాత్రధారులుగా వుండేవి. కవిత్వం, సాహిత్యం, హాస్యరసంతో ఈ మూగ పాత్రలకు ప్రాణం పోసేవారు కళాకారులు.

ఇప్పటికీ కొన్ని కుటుంబాలు తోలుబొమ్మల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. జంతుచర్మాలు, మొక్కలు, రాళ్లనుంచి తీసిన రంగులతో తోలుబొమ్మలను ఆయా కళారూపాలకు సంబంధించిన పాత్రల ఆకృతులను రూపొందిస్తారు. తమ ప్రతిభతో, కళానైపుణ్యంతో కడుపుబ్బ నవ్వించే కళాకారులు... నిజజీవితంలో కడుపులు మాడ్చుకుంటున్నారు. వీరి కళలకు, ప్రతిభకు తగిన ప్రాచుర్యం లేదు. ప్రతిఫలం దక్కదు. పామర జనాన్ని అలరించే ప్రక్రియగా వున్న ఈ కళారూపాన్ని కూడా మార్కెట్ తన గుప్పెట చిక్కించుకుంది. పండిత, పామరులన్న తేడా లేకుండా వినోదాన్ని పంచిన ప్రాచీన కళారూపం... నేడు రంగురంగుల లైట్ల మధ్య రకరకాల సౌండ్ల మధ్య ఆడిటోరియంలలో అసహజత్వాన్ని పండిస్తోంది. దీనికితోడు ఊరి మధ్యకొచ్చిన సినిమాలు, నట్టింటికొచ్చిన టీవీల ముందు తోలుబొమ్మలాట వెలవెలబోయింది. 'చేలలోని ఏల పాటలు ఎలా వింటాము?/ చెవులలో నగర సంగీతం చెవులొలుకుతుంటే' అంటాడు ఖలీల్ జిబ్రాన్. అంతేకాదు... తోలుబొమ్మలాట అనగానే రాజకీయ క్రీడ కూడా మన కళ్లముందు ద్యోతకమౌతుంది. ఈ క్రీడలోనూ జుట్టుపోలిగాడు, బంగారక్క, కేతిగాడు వంటి పాత్రలు మన కళ్లముందు కదలాడుతుంటాయి. సామ్రాజ్యవాదుల చేతుల్లో, కార్పొరేట్ల చేతుల్లో... వారు ఆడమన్నట్లు ఆడుతుండే 'కీలుబొమ్మలు' గుర్తురావడం యాదృచ్ఛికం. అమెరికా చేతిలో దేశాన్ని ఆటబొమ్మలా మార్చే ప్రయత్నం చేసేదొకడు. కేంద్రప్రభుత్వం చేతిలో రాష్ట్రాన్ని ఆటబొమ్మగా మార్చింది ఇంకొకడు. సంఘ్ పరివార్ శక్తులు ఆడించినట్లు ఆడే ఉన్నతాధికారులు మరికొందరు. తోలుబొమ్మలాట మధ్యలో హాస్యాన్ని పండించడానికి తటాలున వచ్చే కేతిగాడు లాంటి పాత్రలో ఇంకొకడు. వీరంతా మన రాజకీయ యవనికపై వారివారి పాత్రలను రక్తికట్టిస్తున్నవారే.

తోలుబొమ్మలు, కీలుబొమ్మలు మనిషి చెక్కిన ఆటబొమ్మలే. రాజకీయ కీలుబొమ్మలు రాజ్యాంగ వ్యవస్థలను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు, సామ్రాజ్యవాదులకు దోచిపెడుతూ, ప్రజల ముందు నటిస్తుంటాయి. తోలుబొమ్మలకు యెద లేదు, మేధ లేదు. వక్ర ఆలోచనలూ లేవు. నోటిలో నాల్క లేదు, నొసటి చిట్లింపులూ లేవు. అయినా హాస్యాన్ని ఒలికిస్తాయి, గుండెల్లో కళామృతాన్ని చిలకరిస్తాయి. హాస్యరసాన్ని పండిస్తాయి. తోలుబొమ్మలాట కళారూపాన్ని, కళాకారులను కాపాడుకోవాలి. ఈ తోలుబొమ్మలాట కళను, కళాకారులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ప్రతి ఏడాది మార్చి 21ని 'తోలుబొమ్మలాట దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. కళ కళ కోసం కాదు, ప్రజల కోసం. ప్రజా చైతన్యం కోసం. ఆ కళను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదీన్నూ.

మహనీయుల మాట

సమాజంలో మార్పు రావాలంటే కుల వ్యవస్థ పోవాలి. స్త్రీల స్థాయి పెరగాలి. చిన్నపిల్లల పెళ్లిళ్లు జరగకూడదు. స్త్రీలు పురుషులకు బానిసలు అన్న భావం తొలగిపోవాలి.

- గోపాల్ గణేష్ ఆగార్కర్,
19వ శతాబ్దపు సంఘసంస్కర్త,
మహారాష్ట్ర.

మార్క్సిస్టు మహారథికుడు నంబూద్రిపాద్

నివాళి

తెలకపల్లి రవి

నేడు ఇ.ఎం.ఎస్ 25వ వర్ధంతి

ఇరవయ్యో శతాబ్దపు ప్రపంచ యవనికపై ఇంఎంఎస్ నంబూద్రిపాద్‌ది విలక్షణ స్థానం. ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన నిలుస్తూ మరోవైపు ఎన్నికలలో ఘన విజయాలు సాధించి భారత రాజకీయాలలో కీలకమైన మలుపునకు కారణమైన యోధుడాయన. ఎన్నికల ద్వారా ముఖ్యమంత్రి పీఠమెక్కిన తొలి కమ్యూనిస్టుగా ఆయనను ప్రపంచం గుర్తుంచుకుంది. కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి గండికొట్టిన తొలి ముఖ్యమంత్రిగా చరితార్థుడైన ఉద్దండుడు. సిద్ధాంతకర్తగా, పాలనావేత్తగా బహుముఖ ప్రజ్ఞ చాటి కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరులూదిన అతిరథ మహారథుడు. ఎలంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్ దేశంలో అరవయ్యేళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమానికి జీవనాడిగా నిలిచిన పేరది. సనాతన ఆచార వ్యవహారాలకు కట్టుబడిన సంపన్న భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఇంఎంఎస్ అలుపులేని సేవానిరతితో కేరళ ప్రజలకు ప్రియతమ నాయకుడైనాడు. ఇప్పటికీ కేరళలో అరుణ పతాకం రెపరెపలాడుతుందంటే అందుకు ఆయన వేసిన పునాదులు, ఇచ్చిన వారసత్వం కీలక పాత్ర వహిస్తాయి.

1909 జూన్ 13న దక్షిణ మలబార్ ప్రాంతంలోని ఎలంకుళం గ్రామంలో ఆయన జన్మించారు. వేద విద్యలను నిష్ఠగా అభ్యసించిన బాల్యం తనది. సోదరుడితో పాటు 1925లో పాఠశాలకు వెళ్లడం మొదలెట్టాకే ఆయనకు సమాజ స్థితిగతులపై అవగాహన కలిగింది. క్రమంగా సంఘసంస్కరణ, స్వాతంత్రోద్యమాల పట్ల ఆకర్షితులైనారు. 1932లో కళాశాల విద్యకు మధ్యలోనే స్వస్తి చెప్పి జాతీయోద్యమ బాట పట్టారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్షననుభవించారు. అక్కడే ఆయనకు కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడైన కృష్ణ పిళ్లై తో పరిచయమేర్పడింది. బెంగాల్ విప్లవకారుల సాన్నిహిత్యమూ కలిగింది. కాంగ్రెస్‌లో అంతర్భాగంగా 1934లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఆవిర్భవించినప్పుడు నంబూద్రిపాద్ దానికి ప్రధాన కార్యదర్శుల్లో ఒకరైనారు. మద్రాసులో కృష్ణ పిళ్లై, సుందరయ్యలతో సుదీర్ఘ చర్చల అనంతరం ఆయన కమ్యూనిస్టు ఉద్యమ స్థాపనకు నడుం కట్టారు. అప్పుడు పార్టీపై నిషేధం వుంది. అయినా వెనకడుగు వేయలేదు. వైనాడ్‌లో పేద ప్రజల ఇళ్లలో వుండి వారి స్థితిగతుల పట్ల ప్రత్యక్ష అవగాహన ఏర్పరుచుకున్నారు. సనాతన కుటుంబంలో పుట్టినా తాను శ్రామిక ప్రజల దత్తపుత్రుడనని సగర్వంగా ప్రకటించుకున్నారు. 1939 లోనే కాంగ్రెస్ తరపున శాసనసభకు ఎన్నికయ్యారు. అయితే అది కొద్దికాలమే వుంది. ఆ స్వల్ప కాలంలోనే ఆయన బాధ్యతలలో భాగంగా కౌలురైతుల సమస్యలు అధ్యయనం చేసి వారి విముక్తి కోసం ఒక నివేదిక రూపొందించారు. 1940లో కృష్ణ పిళ్లై అరెస్టు కావడంతో ఇంఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. తనపై అరెస్టు వారంటు వున్నా నత్తి కారణంగా తనను గుర్తుపట్టే అవకాశం వున్నా సరే చివరి వరకూ రహస్య జీవితం గడిపారు. ఆ రహస్య కాలంలోనే మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలనూ సాహిత్య పుస్తకాలను విపరీతంగా చదివేశారు. కేరళ సమాజ స్థితిగతులు, ఆర్థిక రాజకీయాంశాలు సమగ్రంగా అధ్యయనం చేశారు.

తొలి కమ్యూనిస్టు ముఖ్యమంత్రి

1952 ఎన్నికల్లో మద్రాసు శాసనసభకు పోటీ చేసి ఓటమి పాలైన నంబూద్రిపాద్ కొన్నేళ్లపాటు ఢిల్లీలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంలో వుండి పనిచేశారు. ఆ సమయంలో అనేక జాతీయ సమస్యలు, అంతర్జాతీయ సంబంధాలు ఆకళింపు చేసుకున్నారు. అంతర్జాతీయ సదస్సులలో పాల్గొంటూ అంతర్జాతీయ అంశాల అవగాహన, వివిధ దేశాల ప్రతినిధులతో సంబంధాలు పెంచుకున్నారు. ఈ నేపథ్యంతోనే 1957 ఎన్నికలలో కేరళలో కాంగ్రెస్‌ను ఓడించి తొలి కమ్యూనిస్టు ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. అధికారంలోకి రాగానే భూసంస్కరణలు అమలు చేశారు. భూస్వామ్య వ్యవస్థ నడ్డివిరిచే చర్యలు చేపట్టారు. కార్మికోద్యమాలు, ప్రజాందోళనల పట్ల పోలీసులు అణచివేత విధానాలు అనుసరించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ప్రజాస్వామిక సంస్కృతి తీసుకొచ్చారు. తర్వాతి కాలంలో కేరళ విద్యారంగంలో ప్రథమ స్థానంలోకి వచ్చిందంటే నాడు ఆ ప్రభుత్వం వేసిన పునాది ముఖ్య కారణం. ఎయిడెడ్ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడటానికి ఓ బిల్లు ప్రవేశపెట్టారు. తమ ఆధిపత్యాన్ని ఆర్థిక ప్రయోజనాలను ఏమాత్రం వదులుకోవడానికి సిద్ధపడని మత, వ్యాపార వర్గాలు ఈ బిల్లుపై గగ్గోలు పెట్టాయి. నాడు కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వున్న ఇందిరాగాంధీ తండ్రి ప్రధాని నెహ్రూ ఆశీస్సులతో 'విమోచన ఉద్యమం' అంటూ ఈ స్వార్థపర శక్తులతో కలిసి ప్రహసనం నడిపించారు. శాంతిభద్రతలు దెబ్బతిన్నాయన్న మిషతో నెహ్రూ ప్రభుత్వం 356వ అధికరణాన్ని ఉపయోగించి ఇఎంఎస్ ప్రభుత్వాన్ని 1959లో రద్దు చేసింది. రాష్ట్రాల హక్కులపై ఆనాడు పడిన వేటు ఇప్పుడు మోడీ హయాంలో పరాకాష్టకు చేరింది. ఆ వేటుకు గురైన తొలి ప్రభుత్వం ఆయనదే కావడం దేశాన్ని అప్రమత్తం చేసింది.

యాభయ్యవ దశకం మధ్యకాలం నుంచి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో పెరుగుతూ వచ్చిన సైద్ధాంతిక విభేదాలు 1962 విజయవాడ మహాసభ తర్వాత తారస్థాయికి చేరాయి. రివిజనిజంపై పోరాటం ఉధృతమైంది. అక్కడ సమన్వయ కోణంలో కార్యదర్శిగా ఎన్నికైన అజయ్ ఘోష్ చనిపోయారు. ఆ సమయంలో అందరికీ ఆమోదయోగ్యుడైన నాయకుడుగా ఇఎంఎస్ కార్యదర్శి అయ్యారు. సర్దుబాటు కోసం చైర్మన్ పోస్టు సృష్టించి డాంగేను ఎన్నుకున్నారు. ఆ క్లిష్ట సమయంలో ఇఎంఎస్ ఎంతో చాకచక్యంగా బాధ్యతలు నిర్వహించారు గాని సయోధ్య ఎక్కువ కాలం సాగలేదు. చైనాతో సరిహద్దు సమస్యను సాకుగా చూపి కేంద్రం ఇఎంఎస్, సుందరయ్య, జ్యోతిబసు వంటి నాయకులపై దుష్ప్రచారం చేసింది. అరెస్టు చేసింది. అయితే ఆయన ప్రపంచానికి తెలిసిన నాయకుడు గనక వ్యూహాత్మకంగా కొద్దికాలంలోనే విడుదల చేయాల్సి వచ్చింది. తర్వాత కాలంలో ఏర్పడబోయే సిపిఎం నాయకత్వంలో అత్యధిక భాగం జైలులో వున్నా నంబూద్రిపాద్ తదితరులు చాలా సమర్థంగా బాధ్యతలు నిర్వహించారు. 1964లో ఆ పార్టీ ఏర్పడిన నాటి నుంచి తొలి పొలిట్‌బ్యూరో సభ్యుడుగా సైద్ధాంతిక మార్గదర్శకులలో ఒకడుగా ఇఎంఎస్ అసమాన ప్రజ్ఞ కనబర్చారు. 1965లో జరిగిన కేరళ ఎన్నికల్లో మరోసారి సిపిఎం విజయం సాధించినా ఎన్నికైన వారంతా జైలులో వుండటం వల్ల ప్రమాణ స్వీకారం కుదరలేదు. కేంద్రం కుట్రతో ఆ కారణం చూపి ఎన్నికనే రద్దు చేసింది.

పరిపాలన, ఉద్యమం అధ్యయనం

1967లో మళ్లీ వామపక్ష ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఇంచుమించు మూడేళ్లు వున్న ఆ ప్రభుత్వం అంతకు ముందు అసంపూర్ణంగా మిగిలిపోయిన ప్రజానుకూల కర్తవ్యాలు, విధానాలు పూర్తిచేసింది. 1970లలో మరో రెండు సార్లు కేరళ శాసనసభకు ఎన్నికైనప్పటికీ ఇఎంఎస్ ప్రధానంగా సిపిఎం కేంద్రంలో బాధ్యతలు నిర్వహించారు. ఇందిరా గాంధీ నిరంకుశ పోకడలు పెరిగిన కాలమది. వీటిని ఎదుర్కోవడంలోనూ ఆ రాజకీయ పంథా రూపకల్పన లోనూ ఆయన ముందున్నారు. మళయాలంలో 'దేశాభిమాని' తదితర పత్రికలతో ఆయనకు ప్రగాఢ అనుబంధం వుంది. పీపుల్స్ డెమోక్రసీకి కూడా దీర్ఘకాలం సంపాదకులుగా వ్యవహరించారు. అత్యవసర పరిస్థితి లోనూ ఇందిర నిరంకుశ పాలనను తీసుకొచ్చిన అప్రజాస్వామిక రాజ్యాంగ సవరణలనూ నిరసిస్తూ దేశమంతా విస్తారంగా పర్యటించి ప్రజలను చైతన్యపరిచారు. 1977 ఎన్నికలలో ఆమె ఓడిపోయిన తర్వాత ఆయన సిపిఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. పదిహేనేళ్లపాటు అన్ని కీలక సందర్భాల్లో నాయకత్వం వహించారు. 1980లో కేరళలో మరోసారి వామపక్ష ప్రభుత్వం ఏర్పడినా ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకోకుండా అధ్యయనం ఆధారంగా సలహాలు, సూచనలు అందిస్తూ అండగా నిలిచారు.

1977-91 మధ్య కాలం దేశ రాజకీయాలలోనూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ పరీక్షా కాలం వంటిది. దేశంలో మతతత్వ రాజకీయాల పెరుగుదల మొదలైంది. సోషలిస్టు శిబిరం విచ్ఛిన్నమైంది. ఈ రెండు విషయాల్లోనూ నంబూద్రిపాద్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేశారు. మతతత్వ శక్తులకు అవకాశం లేకుండా అడ్డుకోవడం కోసం అహరహం కృషి చేశారు. కేరళ ఐక్య సంఘటన నుంచి ముస్లింలీగ్ వర్గాలు లేకుండా ఐక్య సంఘటనను లౌకిక శక్తులతో నిర్మించాలని సైద్ధాంతిక నిర్ణయానికి రావడంలో ఆయనది ముఖ్య పాత్ర అని చెప్పాలి. 1987లో ఆ విధంగానే ప్రభుత్వం ఏర్పడటానికి ఇది దారితీసింది. ఉద్యమ నిర్మాణం, సైద్ధాంతిక నిర్దేశంతో పాటు సామాజిక సంస్కరణలు, స్థానిక సంస్థల పటిష్టత, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి వుండాలని నిరంతరం తపించడమే గాక అందుకు తగు పద్ధతులను కూడా తీసుకొచ్చారు. కేరళ మానవాభివృద్ధి సూచికలలో ముందు నిలవడానికి ఇదో ప్రధాన కారణం. ఇన్ని బాధ్యతల మధ్యనా మతి స్థిమితం లేని తన సతీమణిని శ్రద్ధగా చూసుకున్నారు. ఆయన సంతానం కూడా ఉద్యమంలో పనిచేశారు.

విజ్ఞాన సర్వస్వం

నంబూద్రిని ప్రేమించని మళయాళీ అంటూ నాకెవరూ కనిపించలేదని ప్రసిద్ధ పాత్రికేయుడు ఎ.ఎస్.రామన్ ఒకసారి అన్నారు. ఎందుకంటే ఆయనను కేరళ రాజకీయాలలో భీష్మపితామహుడుగా పరిగణిస్తారు. ఎ.కె.గోపాలన్, కృష్ణ పిళ్లై, నంబూద్రి ఒక త్రయం. ఎన్నో ఉన్నత స్థానాలు అలంకరించడం ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించడం మాత్రమే గాక వ్యక్తిగత జీవితంలోనూ మచ్చలేని వ్యక్తి. కార్యకర్తలకు రాజకీయ స్పష్టత నివ్వడం ఆయన ప్రథమ కర్తవ్యంగా తీసుకునేవారు. సభలో మాట్లాడినా రాసినట్టుండే ఆయన శైలి ఎన్నో ప్రసంగాలు అనువదించిన ఈ వ్యాసకర్తకు సుపరిచితం. చిన్నప్పటి నుంచి కొనసాగిన నత్తిని ఖాతరు చేయని దీక్షాదక్షుడు. ఆయన నడక కూడా చాలా నెమ్మదిగా సాగేది. ఎన్నికల ద్వారా అధికారానికి వచ్చిన తొలి కమ్యూనిస్టు తాను కాదనీ, గయానా అధ్యక్షుడు చెడ్డీ జగన్‌కు ఆ ఘనత దక్కుతుందని వినమ్రంగా ప్రకటించిన చారిత్రిక దృష్టి ఆయనది. తర్వాతి కాలంలో జ్యోతిబసు సుదీర్ఘకాలం కొనసాగిన ముఖ్యమంత్రి అయ్యారు. ఎలాంటి బాధ్యతలు నిర్వహిస్తున్నా ఆయన తన జీవిత పర్యంతం అధ్యయనం, రచన ఆపింది లేదు! రాజకీయ నాయకత్వం ప్రజా ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర నిర్వహిస్తూ అంత విస్తారంగా చదివిన, రాసిన నాయకులు చాలా చాలా అరుదు. ఆయన రచనలు వందకు పైన పుస్తకాలుగా వచ్చాయి.

ఇంతటి మహారథుడూ చమత్కార భాషణకూ పేరెన్నిక గన్నారు. బిబిసి విలేకరి ఒకసారి 'మీకు నత్తి ఎప్పుడూ వుంటుందా?' అని ప్రశ్నిస్తే 'లేదు...మాట్లాడేప్పుడే...' అని చమత్కారంగా జవాబిచ్చారు. 'వి.పి.సింగ్ ప్రభుత్వం మరెన్ని రోజులుంటుంద'ని విలేకరి ప్రశ్నిస్తే 'ఊహాగానాలు నా పని కాదు. మీ పత్రికల గుత్తసొమ్ము' అని తక్కున సమాధానం. ఇందిరా గాంధీ హయాంలో ఒకసారి జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ఎందుకో థాంక్ గాడ్ అన్నారట. పక్కనే వున్న ఒక కేంద్రమంత్రి 'మీకు దేవుడిపై నమ్మకం ఎప్పుడు ఏర్పడింద'ని ఎగతాళి చేయబోయారు. 'అబ్బే...నాకు దయ్యాలను చూసినప్పుడల్లా దేవుడు గుర్తుకు వస్తాడ'ని ఎదురు వడ్డించారు నంబూద్రిపాద్. తన ఆత్మకథకు మళయాలంలో ఉత్తమ గ్రంథంగా పురస్కారం లభించింది. జీవితం చరమ దశలో మరోసారి 'దేశాభిమాని' గౌరవ సంపాదక బాధ్యతలు స్వీకరించి చివరి వరకూ రచనలు కొనసాగించారు. ఆయన కన్నుమూసే రోజున కూడా మరుసటి రోజు 'దేశాభిమాని' పత్రికలో రావాల్సిన వ్యాసం పూర్తిచేసి వుంచారట! ఇంతటి మహోన్నత ప్రజాపుత్రుడు, విజ్ఞాన సర్వస్వం 1998 మార్చి 19న తిరువనంతపురంలో కన్నుమూశారు. రాజకీయ భేదాలకు అతీతంగా దేశమంతా ఆయనకు నివాళులర్పించింది. కరుడు కట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకి ఎల్.కె.అద్వానీ తన ఆత్మకథలో హోంమంత్రిగా తాను చేసిన మొదటి పని నంబూద్రిపాద్‌కు నివాళులర్పించడమేనని రాసుకోవడం ఇందుకు నిదర్శనం. 2009లో ఇఎంఎస్ శత జయంతి ఘనంగా జరిగింది. ఆయన స్మారకార్థం నిర్మించిన ఇఎంఎస్ అకాడమీ తన వారసత్వానికి తగినట్టే సాంస్కృతిక, రాజకీయ అధ్యయనాలకు కేంద్రంగా విరాజిల్లుతున్నది. ఆ కేంద్రంలో మూలమూలనా నంబూద్రిపాద్ నిలువెత్తు చిత్రాలు ఆయన స్ఫూర్తిని సజీవంగా నిల్పుతున్నాయి. ★

ఎస్‌విబి సంక్షోభం - పర్యవసానాలు

విశ్లేషణ

పి. సతీష్



"ఎస్‌విబి వైఫల్యానికి ప్రధాన కారణాలు అధిక వడ్డీరేట్లు, ద్రవ్య లభ్యతలో ఇబ్బందులు. ఎస్‌విబి తక్కువ కాల వ్యవధిలో డిపాజిట్లు స్వీకరించి, వాటిని దీర్ఘకాలిక సెక్యూరిటీలలో పెట్టుబడులు పెట్టింది. ఒక్కసారిగా "రన్ ఆన్ ది బ్యాంక్" తరహాలో, కస్టమర్లు డిపాజిట్లు వెనుకకు తీసుకోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఇక్కడ కస్టమర్లు అంటే వెంచర్ క్యాపిటలిస్టులు. రిటైల్ కస్టమర్లు అయితే అంత ఇబ్బంది ఉండేది కాదు. పైపెచ్చు డిపాజిటర్లలో 93 శాతం మందికి ఇన్సూరెన్స్ వర్తించదు. ఇది కూడా భయాందోళనలకు కారణం అయ్యింది."

సిలికాన్ వ్యాలీ బ్యాంకు (ఎస్‌విబి) దివాళా తీయడంతో, అమెరికన్ మార్కెట్‌లో నెలకొన్న గందరగోళ ప్రభావం ప్రపంచ మార్కెట్లపై కూడా పడింది. అందుకే ఈ ఘటన తర్వాత పలు దేశాల స్టాక్ మార్కెట్లతో పాటు భారత స్టాక్ మార్కెట్లు సైతం నష్టాలను నమోదు చేశాయి. ఎస్‌విబి తరువాత సిగ్నేచర్ బ్యాంకు, సిల్వర్‌గేట్ బ్యాంక్ పతనమవడం యావత్ ప్రపంచాన్ని ఆలోచనలో పడేశాయి.

సిలికాన్ వ్యాలీ బ్యాంక్‌ను అమెరికాలో 16వ అతి పెద్ద బ్యాంకుగా పరిగణిస్తారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లు, టెక్ సంస్థలకు రుణాలు అందించే బ్యాంక్‌గా ఇది చాలా ప్రాచుర్యం పొందింది. ఎస్‌విబి ఫైనాన్షియల్ గ్రూప్ ద్వారా ఈ బ్యాంకును నిర్వహిస్తున్నారు. 1983లో ప్రారంభమైన ఈ బ్యాంక్ అమెరికాతో పాటు 10 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ బ్యాంకు తన పతనానికి ముందు అమెరికాలోని వెంచర్ సపోర్ట్ టెక్నాలజీ కంపెనీల్లో సగానికి పైగా సేవలు అందించేది. భారత్, చైనా నుండి కూడా స్టార్టప్ కంపెనీలు ఈ బ్యాంక్‌లో భారీగా డిపాజిట్లు పెట్టాయి. ఇటీవలి సంవత్సరాలలో టెక్ పరిశ్రమ వేగంగా వృద్ధి కావడంతో బ్యాంక్ ప్రయోజనం పొందింది. ఎస్‌విబి ఆస్తులు 2019 చివరి నాటికి 71 బిలియన్ డాలర్ల నుండి 2022 మార్చి చివరి నాటికి 220 బిలియన్ డాలర్లకు (దాదాపు మూడు రెట్లు) పెరిగాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా, స్టార్టప్ రంగంలోని కంపెనీలు భారీ లాభాలను ఆర్జించాయి. ఎస్‌విబి లో ఎక్కువ డబ్బును డిపాజిట్ చేయడం ప్రారంభించాయి. కోవిడ్ సమయంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యోల్బణం తగ్గించడానికి, ప్రజల వినిమయం పెంచడానికి అదనపు కరెన్సీని ముద్రించింది. ఇందులో హెచ్చు భాగం వెంచర్ క్యాపిటలిస్ట్‌ల ద్వారా పెద్ద ఎత్తున ఎస్‌విబి బ్యాంక్‌లో డిపాజిట్లుగా చేరాయన్నది ఆర్థికవేత్తల మాట. ఈ కారణంగా 2017లో బ్యాంకు డిపాజిట్ పరిమాణం 3.60 లక్షల కోట్లు కాగా, 2021 చివరి నాటికి అది 15.50 లక్షల కోట్లకు చేరుకుంది. కానీ అదే సమయంలో రుణాల పరిమాణం రూ.1.90 లక్షల కోట్ల నుంచి రూ.5.4 లక్షల కోట్లకు మాత్రమే పెరిగింది. అంటే బ్యాంకు తన డిపాజిట్లపై చెల్లించాల్సిన వడ్డీ, బ్యాంకు మొత్తం ఆదాయం కంటే చాలా రెట్లు ఎక్కువ అయ్యింది. ఎస్‌విబి డిపాజిట్లు స్వీకరించిందే తప్ప, అప్పులు పెద్దగా ఇవ్వలేదు. 2022 డిసెంబర్ నాటికి ఎస్‌విబి సగటు డిపాజిట్లు 173 బిలియన్ డాలర్లు. దీనిలో అప్పుల పోర్టుఫోలియో 74 బిలియన్ డాలర్లు. కాగా, బాండ్ల సెక్యూరిటీలలో దాదాపు 117 బిలియన్ డాలర్లు మదుపు పెట్టింది. వడ్డీ రేట్లు చాలా తక్కువగా ఉన్నప్పుడు ఎస్‌విబి తన డిపాజిట్లలో ఎక్కువ భాగం ప్రభుత్వ బాండ్లలో (ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సెక్యూరిటీలలో) పెట్టుబడి పెట్టింది. ఎస్‌విబి ఈ విధంగా తన 55 శాతం పెట్టుబడులను అమెరికా ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సెక్యూరిటీలలో పెట్టింది. అమెరికాలో బ్యాంకులు, ఆర్థిక సంస్థల ఆస్తులలో దాదాపు 24 శాతం ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సెక్యూరిటీలలో పెట్టుబడులుగా ఉన్నాయి. ఎస్‌విబి మాత్రం తన 55 శాతం పెట్టుబడులను ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సెక్యూరిటీలలో పెట్టింది. అనేక బ్యాంకులలో ద్రవ్య లభ్యత వాటి ఆస్తులతో పోలిస్తే 13 శాతం ఉండగా, ఎస్‌విబి లో 7 శాతం, సిగ్నేచర్ బ్యాంక్ లో 5 శాతం ఉంది.

బాండ్లను సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో, ద్రవ్యోల్బణాన్ని చల్లబరచడానికి ఫెడరల్ రిజర్వ్ గత సంవత్సరం వడ్డీ రేట్లను పెంచనారంభించే వరకు ఈ ఆలోచన బాగా పనిచేసింది. 2022 మార్చి నుంచీ అమెరికాలో వడ్డీ రేట్లు దాదాపు 4.5 శాతం మేరకు పెరిగాయి. వడ్డీ రేట్లు పెరిగినప్పుడు పాత బాండ్ల విలువ తగ్గుతుంది. కొత్త బాండ్లను పెరిగిన వడ్డీరేట్లతో జారీ చేస్తారు. నూతన బాండ్ల జారీ నేపథ్యంలో, పాత బాండ్లకు డిమాండ్ పడిపోయింది. పాత సెక్యూరిటీలను మెచ్యూరిటీ వరకూ ఉంచితే నష్టం లేదు. అయితే, టెక్ కంపెనీలు క్యాష్ అవసరాలకు ఎస్‌విబి నుండి డిపాజిట్లు వెనుకకు తీసుకోవడంతో ఎస్‌విబి లో ద్రవ్య లభ్యత ఇబ్బందికరంగా మారింది. వెంచర్ క్యాపిటలిస్ట్ ఖాతాదారుల డిపాజిట్ ఉపసంహరణ నేపథ్యంలో బాండ్ల విలువ పడిపోయినప్పటికీ, బ్యాంక్ తన పెట్టుబడులలో కొన్నింటిని విక్రయించాల్సి వచ్చింది. దీంతో కొద్ది రోజుల్లోనే బ్యాంకు రూ.16,000 కోట్ల మేరకు నష్టపోయింది. ఈ నష్టాన్ని పూడ్చేందుకు మార్కెట్ నుంచి రూ. 20,000 కోట్ల ఈక్విటీ పెట్టుబడుల సేకరణకు సిద్ధంగా ఉన్నట్లు సిలికాన్ వ్యాలీ బ్యాంక్ మాతృ సంస్థ ఎస్‌విబి ఫైనాన్షియల్ గ్రూప్ ప్రకటించింది. ఈ ప్రకటనలు ఇన్వెస్టర్లలో భయాందోళనలు సృష్టించాయి. ఒకే రోజులో 42 బిలియన్ డాలర్ల డిపాజిట్లను డిపాజిటర్లు వెనుకకు తీసుకున్నారు. దీంతో దాని స్టాక్ విలువ 60 శాతం పడిపోయింది. అమెరికన్ మార్కెట్‌లో అమ్మకాలు పెరగడంతో భారీ నష్టం వాటిల్లింది. దీని ప్రభావం భారత్‌తో సహా ఇతర దేశాల స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసింది. ప్రధానంగా బ్యాంకింగ్ రంగ షేర్లు నష్టాలను చవిచూశాయి. ఎస్‌విబి వద్ద డిపాజిటర్లకు చెల్లించడానికి తగినంత నగదు లేదు కాబట్టి కాలిఫోర్నియా రెగ్యులేటర్లు బ్యాంకును మూసివేశారు. మార్చి 10న, కాలిఫోర్నియా రెగ్యులేటర్లు బ్యాంకును స్వాధీనం చేసుకున్నారు. అన్ని డిపాజిట్లకు ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బాధ్యతను అప్పగించారు.

ఎస్‌విబి వైఫల్యానికి ప్రధాన కారణాలు అధిక వడ్డీరేట్లు, ద్రవ్య లభ్యతలో ఇబ్బందులు. ఎస్‌విబి తక్కువ కాల వ్యవధిలో డిపాజిట్లు స్వీకరించి, వాటిని దీర్ఘకాలిక సెక్యూరిటీలలో పెట్టుబడులు పెట్టింది. ఒక్కసారిగా "రన్ ఆన్ ది బ్యాంక్" తరహాలో, కస్టమర్లు డిపాజిట్లు వెనుకకు తీసుకోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఇక్కడ కస్టమర్లు అంటే వెంచర్ క్యాపిటలిస్టులు. రిటైల్ కస్టమర్లు అయితే అంత ఇబ్బంది ఉండేది కాదు. పైపెచ్చు డిపాజిటర్లలో 93 శాతం మందికి ఇన్సూరెన్స్ వర్తించదు. ఇది కూడా భయాందోళనలకు కారణం అయ్యింది. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ డిపాజిట్లలో దాదాపు 175 బిలియన్ డాలర్లు ఇప్పుడు ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి) నియంత్రణలో ఉన్నాయి. ఇటీవల ఈ బ్యాంకు యు.కె విభాగాన్ని హెచ్‌ఎస్‌బిసి కొనుగోలు చేసింది. ఏం జరిగిందో పూర్తి వివరాలు వెల్లడిస్తామని, ఈ రంగంపై నిబంధనలను కఠినతరం చేయాలని రెగ్యులేటర్లు, బ్యాంకింగ్ రెగ్యులేటర్లను కోరతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హామీ ఇచ్చారు. డిపాజిట్‌దార్లకు మొత్తం డిపాజిట్ మొత్తాన్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. బ్యాంకు నష్టాలకు పన్ను చెల్లింపుదారుల డబ్బు బాధ్యత వహించదని, బెయిలవుట్ ప్యాకేజీని ఆయన తోసిపుచ్చారు.

అమెరికా ఎస్‌విబి పతనం అంతర్జాతీయ స్టాక్ మార్కెట్‌పై కూడా ప్రభావం చూపింది. దీంతో బ్యాంకులు, ఫైనాన్స్, ఐ.టి కంపెనీల షేర్లపై ప్రభావం పడింది. అంతర్జాతీయంగా 465 బిలియన్ డాలర్ల స్టాక్స్ ఆవిరయ్యాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకులు వరుసగా వారం రోజుల్లోనే కుప్పకూలడం ప్రాంతీయ అమెరికా బ్యాంకుల్లో భారీ ఆర్థిక మాంద్యం భయాలను రేకెత్తించింది. ఈ వైఫల్యాలు అమెరికా బ్యాంకింగ్ చరిత్రలో అతి పెద్ద టాప్-3 పతనాలలో ఉన్నాయి. దీనిపై బ్యాంకింగ్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పతనం ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ షేర్లను దెబ్బతీసిందని పేర్కొంటున్నారు. సమీప భవిష్యత్తులో అమెరికాలో మార్కెట్ల పతనం కొనసాగవచ్చని, దాదాపు 620 బిలియన్ డాలర్ల అప్రకటిత నష్టం వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎస్‌విబి పతనం ఇతర అమెరికా బ్యాంకులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందనే వార్తలు ప్రజల్లో భయాందోళనను పెంచుతున్నాయి. ఎస్‌విబి మాతృ సంస్థ, ఎస్‌విబి ఫైనాన్షియల్ గ్రూప్ భారతదేశంలోని బ్లూస్టోన్, కార్‌వాలెట్, ఇన్‌మోబి లాయల్టీ రివార్డ్‌లలో పెట్టుబడులను పెట్టింది. వై కాంబినేటర్, ఎస్‌విబి వినియోగదార సంస్థ, భారతదేశంలోని 19 స్టార్టప్‌లలో పాల్గొంటోంది. తద్వారా రెండో దశలో భారత్‌పై ప్రభావం పడే అవకాశాన్ని తోసిపుచ్చలేము. దేశంలో నియంత్రణా వ్యవస్థల నిర్వహణ సామర్థ్యం వల్లే 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని మన దేశం సమర్థవంతంగా ఎదుర్కొనగలిగింది. బ్యాంకులలో ద్రవ్య లభ్యత ఎంత ఉండాలి, ఎంతమేర అప్పులు ఇవ్వాలి, మూలధనం ఎంత ఉండాలి అనే విషయాలకు సంబంధించి మన దేశంలో కఠిన చట్టాలు ఉన్నాయి. అయితే, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒత్తిడి మేరకు వాటిని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నాలు వేగవంతం అయ్యాయి. అందుకే రానురాను దేశంలో నియంత్రణా వ్యవస్థల పరిధికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చే పరపతి రుణాలు కోతకు గురవుతున్నాయి. కార్పొరేట్ రుణాలు, అంతకంతకూ పెరుగుతున్నాయి. అయితే ఒక బ్యాంక్, తన పెట్టుబడులను పెద్దఎత్తున బాండ్ సెక్యూరిటీల మార్కెట్‌లో పెట్టడానికి ఆర్.బి.ఐ, నియంత్రణా చట్టాలు అంగీకరించవు. ఎస్‌విబి వైఫల్యం దృష్ట్యా భారతీయ బ్యాంకులు తమ పెట్టుబడులను ఒకే చోట కాకుండా విస్తృత పరచాలి. ద్రవ్య లభ్యత విషయంలో మరింతగా నియంత్రణలు పాటించాలి. మన దేశ బ్యాంకింగ్ రంగంలో రిటైల్ కస్టమర్లు ఎక్కువ. కనుక, బ్యాంకులు అప్పులను కొద్ది మంది వెంచర్ క్యాపిటలిస్ట్‌లకు, కార్పొరేట్ సంస్థలకో కాకుండా రిటైల్ కస్టమర్లకు ఇవ్వడం ద్వారా అప్పుల పోర్టుఫోలియోను విస్తృత పరుచుకోవాలి.

అమెరికన్ బ్యాంకింగ్ రంగ పరిణామాలు చూసైనా మన కేంద్ర ప్రభుత్వం తన ప్రయివేటీకరణ విధానాలను పున:సమీక్షించుకోవాలి. మన దేశంలో బ్యాంక్ డిపాజిట్లపై రూ.5 లక్షల వరకూ బీమా రక్షణ ఉంది. ప్రభుత్వ రంగ ఎల్ఐసి లో పెట్టే పొదుపుకు కేంద్ర ప్రభుత్వ గ్యారంటీ అదనంగా ఉంది. ఇది ప్రయివేటు రంగానికి వర్తించదు. అందుకే ప్రజల విశ్వాసం దెబ్బ తినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆర్‌బిఐ స్వయంప్రతిపత్తిని నిలబెట్టే చర్యలు చేపట్టాలి. తద్వారా దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని సంక్షోభం బారిన పడకుండా పరిరక్షించాలి. లేకపోతే, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ తరహా పరిణామాలు పునరావృతం అవుతాయి.

/ వ్యాసకర్త ఏఐఐఈఏ ఉపాధ్యక్షులు /

జనవాక్యం

పన్నుల ప్రభుత్వం

రాష్ట్ర బడ్జెట్ కార్మిక, కర్షక, చేనేత వర్గాలకు ఎండమావిగా ఉంది. ఉపాధి లేక కార్మికులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. పొరుగు రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో పెట్రో, డీజిల్ ధరలు అధికంగా ఉండడంతో ఆటో, క్యాబ్ కార్మికులు ఉపాధి కోల్పోయారు. రైతులకు సకాలంలో నీరు అందించక పచ్చని ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా క్రాప్ హాలిడే ప్రకటించవలసి వచ్చింది. చేనేత కార్మికులకు మొండి చేయి చూపించి... రాష్ట్ర పథకాల ప్రచారం కోసం గడప గడపకు రూ.532 కోట్లు కేటాయించారు. దీన్ని బట్టి ప్రజావసరాల కంటే పార్టీ ప్రచారం కోసం ఆరాట పడుతున్నట్టు కనిపిస్తోంది. రాబోయే ఏడాది పన్నుల్లో రూ. లక్షా రెండు వేల కోట్ల వసూళ్లకు బడ్జెట్లో చూపారు. సరాసరి ఐదుగురు సభ్యులున్న సాధారణ కుటుంబానికి రూ.లక్ష పన్నులు చెల్లించడం. అంటే ప్రజల నుండి రక్తం పీల్చడమే ధ్యేయంగా బడ్జెట్ ఉంది.

- యర్రమోతు ధర్మరాజు,
ధవళేశ్వరం.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

ఆర్థిక మాంద్యం నుంచి కోలుకోవడం కష్టమే : ఒఇసిడి

రోమ్ : కరోనా మహమ్మారి ప్రభావాలు, రష్యా-ఉక్రెయిన్ మధ్య సైనిక ఘర్షణల నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో బలహీనమైన ఆర్థిక పునరుద్ధరణ క్రమంలో వున్నాయని ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ (ఒఇసిడి) శుక్రవారం పేర్కొంది. 'ఆర్థిక దృక్పథం, తాత్కాలిక నివేదిక' శీర్షికతో శుక్రవారం విడుదలైన ఈ నివేదికలో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది 2.6శాతం మేరనే వృద్ధి చెందుతుందని ఒఇసిడి అంచనా వేసింది. ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించి ఇంధన సరఫరాలు, ద్రవ్యోల్బణం వంటి శాశ్వత ప్రభావాలు తగ్గడం వల్ల వచ్చే ఏడాది నాటికి ఈ అభివృద్ధి 2.4శాతం వరకు వుంటుందని పేర్కొంది. ఇంధన ధరలు క్షీణిస్తుండడమనేది ఒక మోస్తరు మెరుగుదలకు దోహదపడుతుందని ఒఇసిడి ఆ నివేదికలో తెలిపింది. ఈ ఏడాది ప్రపంచ దేశాల్లో కెల్లా చైనా అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆ నివేదిక అంచనా వేసింది. చైనా 5.3 శాతం మేర అభివృద్ధి చెందితే, అమెరికా ఆర్థిక వృద్ధి 1.5శాతమే వుంటుందని, వచ్చే ఏడాదైతే ఇది 0.9శాతంగానే వుండగలదని అంచనా వేసింది.

యుపిలో విద్యుత్ ఉద్యోగుల సమ్మె సక్సెస్

- యోగి సర్కారు కక్షసాధింపు చర్యలు
- 1332 మంది అవుట్‌సోర్సింగ్ విద్యుత్ ఉద్యోగులపై వేటు
- 20న కోర్టుకు హాజరు కావాలంటూ నేతలకు అలహాబాద్ హైకోర్టు ఆదేశం

ఉత్తర ప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు మూడు రోజుల సమ్మె విజయవంతమైంది. గతేడాది డిసెంబరు 3న రాష్ట్రంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16 నుంచి ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు. ఆ ఒప్పందం నుంచి ఎటువంటి కారణం లేకుండానే రాష్ట్రప్రభుత్వం వైదొలగింది. ఈ అంశంపై మూడు నెలలుగా నాయకులు పలు దఫాలు చర్చించినా, ప్రభుత్వం మొండిగా వ్యవహరించింది. దీంతో, ఆ ఒప్పందం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి మూడు రోజులపాటు సమ్మె నిర్వహించాలని విద్యుత్ కర్మచారీ సంయుక్త సంఘర్ష్ సమితి పిలుపునిచ్చింది. దీంతో, ఉద్యోగులు ప్రారంభించిన సమ్మె శనివారం ముగిసింది. యోగి ప్రభుత్వం ఉద్యోగుల అక్రమ అరెస్టులకు, సామూహిక సస్పెన్షన్లకు, అణచివేత చర్యలకు పాల్పడుతోంది.

నేతలపై కోర్టు ధిక్కార చర్యలు

కోర్టు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ ఉద్యోగులు సమ్మె సాగిస్తుండడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్న అలహాబాద్ హైకోర్టు శుక్రవారం యూనియన్ నేతలపై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టనారంభించింది. సోమవారం కోర్టుకు హాజరుకావాలని కోరుతూ వారికి వారెంటు జారీ చేసింది. వివిధ సంఘాలకు చెందిన 18మంది ఆఫీస్ బేరర్లకు ఉత్తరప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (యుపిపిసిఎల్) నోటీసులు జారీ చేసింది.

ఈ అంశం అత్యవసరాన్ని దృష్టిలో వుంచుకుని విద్యుత్ కర్మచారి సంయుక్త సంఘర్ష్ సమితి ఆఫీసు బేరర్లపై బెయిలబుల్ వారంట్లు జారీ చేసినట్లు డివిజన్ బెంచ్ తెలిపింది. సమితి కన్వీనర్ శైలేంద్ర దూబేతో సహా ఇతర నేతలందరూ సోమవారం ఉదయం 10గంటల కల్లా లక్నో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి వుంది. విద్యుత్ సరఫరాకు ఆటంకం వుండకూడదని ఆదేశిస్తూ గతేడాది డిసెంబరు 6న జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా వుండేలా, తప్పు చేసిన అధికారులు, ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను 20వ తేదికి వాయిదా వేసింది. అప్పటికల్లా తీసుకున్న చర్యల నివేదికను అందజేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరింది. విద్యుత్ శాఖ అదనపు చీఫ్ సెక్రటరీ అరోభాన్ అఫిడవిట్‌ను అందజేయాలని ఆదేశించింది.

సిఐటియు ఖండన

శాంతియుతంగా సమ్మె చేస్తున్న యుపి విద్యుత్ ఉద్యోగులపై అణచివేత చర్యలు, అరెస్టులకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక ప్రకటన విడుదల చేశారు. యుపి ప్రభుత్వ నియంతృత్వ పోకడలను, మొండివైఖరిని, సామూహిక సస్పెన్షన్లను తీవ్రంగా నిరసిస్తూ, సమ్మె చేస్తున్న యుపి విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలపాలని కార్మిక లోకానికి, అనుబంధ యూనియన్లకు పిలుపునిచ్చింది. విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల జాతీయ కో-ఆర్డినేషన్ కమిటీ (ఎన్‌సిసిఒఇఇ) కూడా ఇదే విధమైన పిలుపునిచ్చింది.

కొలీజియం వ్యవస్థ అత్యుత్తమం : సిజెఐ

న్యూఢిల్లీ : ప్రతీ వ్యవస్థా సమగ్రమైనది కాదు, కానీ న్యాయమూర్తులను నియమించడానికి వున్న వాటిలో మనం అభివృద్ధిపరచుకున్న కొలీజియం వ్యవస్థ ఉత్తమమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ అన్నారు. ప్రభుత్వం, న్యాయవ్యవస్థల మధ్య ప్రధాన వివాదమైన కొలీజియం వ్యవస్థను ఆయన సమర్ధించారు. ఇండియా టుడే సదస్సులో శనివారం ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వుండాలంటే బయటి ప్రభావాల నుండి కాపాడాల్సి వుందని అన్నారు. రాజ్యాంగ న్యాయస్థానాల న్యాయమూర్తులుగా తాము సిఫార్సు చేసిన పేర్లను ఆమోదించకపోవడానికి ప్రభుత్వానికి గల కారణాలను కొలీజియం వెల్లడించడంపై న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై సిజెఐ మాట్లాడుతూ "అభిప్రాయ భేదాలు వుండడం వల్ల తప్పేమిటి? నేనుటే, ఉత్తమ క్రియాశీలమైన రాజ్యాంగ నీతిజ్ఞతతో ఇటువంటి అభిప్రాయ భేదాలను ఎదుర్కోవాల్సి వుంది. న్యాయ శాఖ మంత్రి అసంతృప్తి విషయంలో నేను జోక్యం చేసుకోదలుచుకోలేదు. మనందరం అభిప్రాయ భేదాలను కలిగి వుంటాం." అని అన్నారు. కొలీజియం వ్యవస్థను రిజిజు పూర్తి వ్యతిరేకించారు. మన రాజ్యాంగానికి ఇది పరాయిదని అన్నారు. కొలీజియం వ్యవస్థను కూడా ఆయన ఒకసారి ప్రశ్నించారు. కేసులను ఎలా పరిష్కరించాలనే విషయంలో ప్రభుత్వం నుంచి ఒత్తిడి లేదని చంద్రచూడ్ తెలిపారు. ఎన్నికల కమిషన్ తీర్పే ఇందుకు ఉదాహరణ అని అన్నారు.

నియామక ప్రక్రియలో జోక్యం చేసుకుంటే ఎలా? : కిరణ్ రిజిజు

నియామక ప్రక్రియలో న్యాయమూర్తులు జోక్యం చేసుకుంటే న్యాయవ్యవస్థను పట్టించుకునేది ఎవరు? అని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రశ్నించారు. ఇండియా టుడే సదస్సులో ఆయన మాట్లాడుతూ కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు ఏమి చేయాలన్న దానిపై 'రాజ్యాంగ లక్ష్మణ రేఖ' స్పష్టంగా వుందని తెలిపారు. 'ఎన్నికల కమిషనర్ల నియామకం గురించి రాజ్యాంగం పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నేత, సిజెఐతో కూడిన కమిటీ నిర్ణయించాలన్న సుప్రీంకోర్టు తీర్పును తప్పుపట్టడం లేదు. కానీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా న్యాయమూర్తులు దేశంలోని కీలక నియామకాల విషయంలో జోక్యం చేసుకుంటుంటే న్యాయవ్యవహారాలు ఎవరు చూస్తారు?' అని ప్రశ్నించారు.

బాలుడిపై కోవిడ్ కేసు

- కొట్టివేయాలని కోర్టు ఆదేశం

బీహార్ : బెయిల్ కోసం నాలుగేళ్ల బాలుడు కోర్టును ఆశ్రయించిన ఘటన బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లాలో చోటుచేసుకుంది. 2021 ఏప్రిల్‌లో రెండేళ్ల వయసున్న బాలుడు సహా 8 మంది కంటైన్‌మెంట్ ప్రాంతంలో పెట్టిన బారికేడ్లు తొలగించడం ద్వారా కోవిడ్ వ్యాప్తికి కారణమయ్యారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ బాలుడి తల్లికి ఈ కేసు విషయం గురువారమే తెలిసింది. దీంతో బెయిల్ కోసం తన కుమారుణ్ని వెంటబెట్టుకుని కోర్టుకు రాగా, బెగుసరాయ్ కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. చిన్నారిపై ఇలాంటి కేసు పెట్టడానికి, బెయిల్ ఇవ్వడానికి నిబంధనలు లేవని తెలిపింది. బాలుడిపై కేసు కొట్టివేయాలని పోలీసులను ఆదేశించింది.

మోడీ మరో దాడి

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో ప్రతిపక్షాలపై అక్కసు

న్యూఢిల్లీ : ప్రభుత్వాన్ని విమర్శించే వారిని దేశద్రోహులుగా చిత్రిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా మరో ఎదురుదాడికి దిగారు. భారత దేశ ప్రజాస్వామ్య విజయం, ప్రజాస్వామ్య సంస్థల విజయాన్ని ఓర్వలేని కొందరు ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని మోడీ ఆరోపించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. కొందరు నిరాశావాదం, దేశాన్ని తక్కువ చేసేలా, దేశ నైతికత దెబ్బతినేలా మాట్లాడుతున్నారని అక్కసు వెళ్లగక్కారు. ఇంతకుముందు కుంభకోణాలు ముఖ్యాంశాలుగా ఉండేవని, ఇప్పుడు వారిపై చర్యలు తీసుకుంటున్నందుకు అవినీతి పరులు చేతులు కలిపారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చర్చ నీయాంశమవుతున్న అదానీ కుంభకోణంపై పార్లమెంట్‌లో, బయట మాట్లాడని మోడీ... గత ప్రభుత్వాల హయాంలో జరిగిన కుంభకోణాల గురించి ప్రస్తావించారు. ఇటీవల రాహుల్‌గాంధీ లండన్‌లో చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.

బస్సు బోల్తా : నలుగురు మృతి

శ్రీనగర్ : జమ్ము కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో బస్సు బోల్తా పడి నలుగురు బీహార్ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 28 మందికి గాయాలయ్యాయని పోలీసులు వెల్లడించారు. దక్షిణ కాశ్మీర్ జిల్లా పుల్వామాలోని బర్సూలో శ్రీనగర్ - జమ్ము హైవేపై శనివారం ఈ ఘటన జరిగింది.

కవిత కేసులో సుప్రీంకోర్టుకు ఇడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కె.కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) షాకిచ్చింది. సుప్రీంకోర్టులో ఇడి కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎమ్మెల్సీ కవిత కేసులో ముందస్తు ఆదేశాలు ఇవ్వొద్దని పిటిషన్‌లో ఇడి పేర్కొంది. తమ వాదన విన్న తరువాతే నిర్ణయం తీసుకోవాలని కోర్టును కోరింది. తమ వాదనలు వినకుండా ఎలాంటి ఆదేశాలు ఇవ్వొద్దని సుప్రీంకు ఇడి విజ్ఞప్తి చేసింది. ఈనెల 24న కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగనుంది. ఇడితో పాటు కవిత తరపు న్యాయవాది వాదనలు కూడా న్యాయస్థానం విననుంది. కేవియట్ పిటిషన్ దాఖలుతో కవిత తరపు వాదనలు, ఇడి తరపు వాదనలు సుప్రీంకోర్టు విననుంది. ఇడి తనను విచారణకు పిలవడాన్ని సవాల్ చేస్తూ కవిత సుప్రీంలో పిటిషన్ దాఖలు చేయగా... 24న విచారిస్తామని కోర్టు తెలిపింది.

ఆధార్‌తో పాన్ అనుసంధానాన్ని ఉచితంగా, మరో ఏడాది కొనసాగించాలి

- ఆర్థిక మంత్రికి సిఐటియు లేఖ

న్యూఢిల్లీ : ఆధార్‌ను పాన్‌తో అనుసంధానించే సదుపాయాన్ని ఉచితంగా కనీసం మరో ఏడాది పాటు కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కోరారు. ఈ మేరకు ఒక లేఖ రాశారు. దీనిపై ఎలక్ట్రానిక్, ప్రచార సాధనాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అప్పుడే సామాన్యులు సైతం ఈ అవకాశాన్ని ఉపయోగించుకో గలుగుతారని అన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాల్సిందిగా తపన్‌సేన్ మంత్రిని కోరారు. ప్రతి విషయానికి తప్పనిసరిగా ఆధార్‌ను అనుసంధానం చేయడం పట్ల తమకు కొన్ని అభ్యంతరాలు వున్నాయన్నారు. అవి కాకుండా పాన్‌తో ఆధార్‌ను అనుసంధానం చేయాలన్న నిబంధనను అమలు చేయాలనుకుంటున్న తీరును కూడా తీవ్రంగా సమీక్షించి పునరాలోచించాల్సిన అవసరం వుందని తపన్‌సేన్ పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 31లోగా ఆధార్‌తో పాన్‌ను అనుసంధానించనట్లైతే సదరు వ్యక్తి పాన్ కార్డు పనికిరానిదిగా మారుతుందని, పాన్ వివరాలు అందజేయనందుకు ఆదాయపన్ను చట్టం కింద అన్ని పర్యవసానాలకు జవాబుదారీ వహించాల్సి వుంటుందని పేర్కొంటూ సిబిడిటి గతేడాది సర్క్యులర్ జారీ చేసింది. నోటిఫై చేసిన తేదీలోగానే ఇది జరగాల్సి వుందని అన్నారు. సిబిడిటి లేదా మరే ప్రభుత్వ సంస్థ జారీ చేసిన సర్క్యులర్లు లేదా ఐటి చట్ట నిబంధనలు వంటివి మెజారిటీ జనాభాకు తెలియవని, ఫలితంగా బాధితులుగా మారేది సామాన్యులే అవుతారని తపన్‌సేన్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఆధార్‌ను పాన్‌తో అనుసంధానించని వారిపై చర్యలు తీసుకోవడానికి ముందుగా దీనిపై విస్తృతం ప్రచారం చేయాలని ఆయన కోరారు.

76 కొత్త వేరియంట్ కేసులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు 76 నమూనాల్లో 1.16 వేరియంట్‌ను గుర్తించారు. ఇటీవల కోవిడ్ కేసుల పెరుగుదలకు ఈ వేరియంటే కారణంగా భావిస్తున్నారు. ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం డేటాలో పేర్కొంది. ఇన్సాకాగ్ కొవిడ్-19 జన్యు శ్రేణిని, వైరస్ వేరియంట్స్‌ను అధ్యయనం చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కింద 2020లో ఏర్పాటు చేశారు.

ఏ రాష్ట్రంలో ఎన్ని కేసులు?

ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులో మహారాష్ట్రలో 29, పుదుచ్చేరిలో 7, ఢిల్లీలో 5, తెలంగాణలో 2, గుజరాత్‌లో ఒకటి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకటి, ఒడిశాలో ఒకటి చొప్పున కేసులు నమోదయ్యాయి. 1.16 వేరియంట్ తొలిసారిగా జనవరిలో గుర్తించారు. ఫిబ్రవరిలో 59 నమూనాల్లో ఈ వేరియంట్‌ను గుర్తించారు. మార్చిలో ఇప్పటి వరకు 1.16 వేరియంట్‌కు 15 నమూనాలు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

ఎస్‌సి, ఎస్‌టి జడ్జిలు అతి స్వల్పం

న్యూఢిల్లీ : 2018 నుండి హైకోర్టులకు మొత్తంగా 569 మంది న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంట్‌కు తెలియజేసింది. 569మందిలో 17మంది మాత్రమే ఎస్‌సిలు, తొమ్మిది మంది మాత్రమే ఎస్‌టిలు, మరో 64మంది ఇతర వెనుకబడిన వర్గాల వారు ఉన్నారని, 15మంది మైనారిటీలని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో సామాజిక వైవిధ్యతకు సంబంధించిన డేటా రికార్డింగ్‌ను సుప్రీంతో సంప్రదించిన అనంతరం ప్రభుత్వం వ్యవస్థీకరించింది. పార్లమెంట్ సభ్యుడు నబా కుమార్ సరనియా అడిగిన ప్రశ్నకు న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమాధానమిస్తూ, కోర్టు వెబ్‌సైట్‌ల్లో వున్న సమాచారం మేరకు, 2021 డిసెంబరు 11నాటికి సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులు 436మంది వుండగా, అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ 3,041మంది వున్నారని చెప్పారు. హైకోర్టుల్లో 1306 మంది సీనియర్ న్యాయవాదులు ఉన్నారని తెలిపారు.

అదానీపై విచారణకు ఎందుకింత జాప్యం?

- భారత్ అంటే మోడీ కాదు
- తిరువనంతపురం సభలో ఏచూరి

తిరువనంతపురంలోని పుత్తిరికందం మైదానంలో శనివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

తిరువనంతపురం : అదానీ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)చేత విచారణ జరిపించేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రశ్నించారు. మార్క్సిస్టు పార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ యాత్ర ముగింపు సందర్భంగా తిరువనంతపురంలోని పుత్తిరికందం మైదానంలో శనివారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేరళలోని 140 నియోజకవర్గాల మీదుగా సాగిన పాదయాత్రలో దేశాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలపై చర్చించగలిగామని అన్నారు. మోడీ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ధ్వంసమవుతోందని విమర్శించారు. భారతదేశంలో క్రోనీ క్యాపిటలిజం కనిపిస్తోందని తెలిపారు. అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణను ప్రకటించేందుకు మోడీ ఎందుకు వెనుకాడుతున్నారని ఏచూరి ప్రశ్నించారు. ఎవరైనా విమర్శిస్తే దేశ వ్యతిరేకులు అవుతారని అన్నారు. భారత్ అంటే మోడీ కాదని ఆయన విమర్శించారు. ప్రజా ధనాన్ని దోచుకుంటున్న అదానీ వంటి కార్పొరేట్లను కేంద్ర ప్రభుత్వం కాపాడుతోందని అన్నారు.

రాష్ట్రపతి ప్రశంసలే

మోడీ, అమిత్ షాలకు సమాధానం

కేరళ ప్రభుత్వ ప్రజానుకూల విధానాలను ప్రశంసిస్తూ రాష్ట్రపతి ఇచ్చిన కితాబే మోడీ, అమిత్‌షా చేసే విమర్శలకు సమాధానమని సీతారాం ఏచూరి అన్నారు. తనకు 140 కోట్ల మంది భారతీయుల మద్దతు ఉందని మోడీ చేస్తున్న ప్రచారం హాస్యాస్పదమన్నారు. గత ఎన్నికల్లో ఓటేసిన వారిలో 37 శాతం మందే బిజెపికి అనుకూలంగా ఓటు వేశారని తెలిపారు. కేంద్రం సబ్సిడీ కింద ఆహార ధాన్యాలకు కోత విధించిందన్నారు. ఈ విషయంలోనూ మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

'మహా' రైతు విజయం!

స్వగ్రామాలు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు చేరుకున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ఉపాధ్యక్షులు బిఎల్ కరద్ కూడా లాంగ్ మార్చ్‌లో, ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. "రైతాంగ డిమాండ్లతో పాటుగా, కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల చొరవలను చేపట్టింది. ఆశా వర్కర్లకు గౌరవ వేతనం కింద రూ.1500 పెంచుతామని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్ వర్కర్లకు ఇకపై వారి బ్యాంక్ ఖాతాల్లోనే నేరుగా జీతాలు పడతాయి." అని కరద్ చెప్పారు. ఇవన్నీ రాష్ట్ర స్థాయి డిమాండ్లని అన్నారు. ఇంకా పెద్ద సమస్యలు వున్నాయన్నారు. "ఆ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న కార్మికులు, రైతులు దేశ రాజ ధానిని చుట్టుముడతారు. మహారాష్ట్రకి చెందిన దాదాపు 15వేల మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఇందులో పాల్గొంటారు. దానికోసం మేము సన్నద్ధమవుతున్నాం. టికెట్లు కూడా బుక్ చేసుకున్నాం. గ్రామ స్థాయి, బ్లాక్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నాం." అని చెప్పారు.

మంత్రివర్గ సంఘం ఏర్పాటు, ఉల్లి రైతులకు క్వింటాకు రూ.350 చొప్పున ఆర్థిక సాయం : సిఎం షిండే

రైతుల డిమాండ్లను ఆమోదించడంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ, రైతుల 14పాయింట్ల డిమాండ్ల పత్రంపై రైతాంగ ప్రతినిధులతో చర్చలు జరిపామని తెలిపారు. డిమాండ్లతోపాటు అటవీ భూముల ఆక్రమణలకు సంబం ధించిన డిమాండ్లు, ఆలయ ట్రస్టీలు, బీడు భూములను రైతు లకు బదిలీచేయడం, తదితర అంశాలపైనా చర్చించినట్లు చెప్పారు. అకాల వర్షాలు, తక్కువ ధరల కారణంగా ఉల్లి రైతులు నష్టాలను ఎదుర్కొన్నారని, వారికి క్వింటాల్‌కు రూ.350 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. రైతుల అతిపెద్ద డిమాండ్‌పై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతుల ఆధీనంలోని నాలుగు హెక్టార్ల వరకు గల అటవీభూమికి సంబంధించిన డిమాండ్‌పై కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. నెల రోజుల్లోగా కమిటీ తన నివేదికను సిద్ధం చేస్తుందని, అటవీ హక్కుల చట్టం కింద పెండింగ్‌లో వున్న అంశాలను పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఆ కమిటీలో మాజీ ఎంఎల్‌ఎ గవిట్, సిపిఎం సిట్టింగ్ ఎంఎల్‌ఎ వినోద్ నికోలాయ్ వుంటారు. రైతులు తమ ఉద్యమాన్ని ఆపాలని షిండె కోరారు.

సుదీర్ఘ పోరుకు రైతులు సన్నద్ధం

రెండు రోజులుగా ముంబయి శివార్లలోని వసింద్ వద్ద కిసాన్ లాంగ్ మార్చ్‌కు రైతులు విరామం ఇచ్చారు. ముంబయిలో ప్రవేశించడానికి ముందు నాసిక్-ముంబయి హైవేపై తాత్కాలికంగా శిబిరాలు వేసుకుని ఉన్నారు. ఈ నెల 12న నాసిక్ నుంచి లాంగ్ మార్చ్ ప్రారంభమై 16వ తేదిన వసింద్‌లోని ఈద్గా మైదాన్‌కు చేరుకుంది.

సాగు చేసే భూమి మాదే

తాము సాగు చేసే భూమిపై యాజమాన్య హక్కుల కోసం రెండు తరాల వారు పోరాడుతూ మరణించారని, ఇప్పుడు నా పిల్లలు కూడా అలా పోరాడుతూ చనిపోవాలని తాను కోరుకోవడం లేదని, అందువల్ల ఈ పోరాటం చాలా కీలకమైనదని రైతు సుఖ్‌రాం పవార్ మీడియాతో వ్యాఖ్యానించారు. ఇది ఒక్క పవార్ డిమాండ్ కాదు, సాగు చేసుకుంటున్న అటవీ భూములపై హక్కు తమకే ఇవ్వాలని కోరుతున్న వేలాదిమంది గిరిజన రైతుల డిమాండ్ ఇది.

ఈద్గా మైదాన్‌లో చేసిన ఏర్పాట్లు చూస్తే ఢిల్లీ సరిహద్దుల్లో ఆనాడు రైతులు చేసిన మహత్తర పోరాటం గుర్తుకువస్తోంది. వంట చేసుకోవడానికి అవసరమైన వంట చెరకు, ఆహార పదార్థాలతోసహా సర్వం తమతో తెచ్చుకున్నారు. వేల కిలోమీటర్ల మేర నడిచి బృందాలుగా వచ్చిన వారిలో వృద్ధులు, మహిళలు కూడా వున్నారు. ప్రదర్శన సందర్భంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, పౌర ప్రముఖులు రైతులకు సహాయం చేశారు. వందలాదిమంది విద్యార్థులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

ఎఐకెఎస్ అభినందనలు

కిసాన్ లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేసిన మహారాష్ట్ర రైతాంగానికి ఎఐకెఎస్ అభినందనలు తెలియజేసింది. ఉల్లి, పత్తి, సోయాబీన్, తుర్ దాల్, పెసలు, పాలు తదితరాలకు ప్రోత్సాహక ధరలు అందించాలన్న డిమాండ్‌తో సహా మొత్తంగా 15 డిమాండ్లపై ఈ ఆందోళన సాగింది.

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఆదివాసీ రైతులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రుణాల రద్దు, విద్యుత్, పంటల బీమా, వృద్ధాప్య పింఛన్ల పెంపు, స్కీమ్ వర్కర్ల వేతనాలు ఇలా పలు డిమాండ్లపై వారి ఆందోళన సాగింది. 2018లో ఢిల్లీ సరిహద్దులో ఎఐకెఎస్ నేతృత్వంలో సాగిన రైతాంగ ఉద్యమం తరహాలోనే 2023లో కూడా నిరుపేద రైతాంగం, ఆదివాసీల డిమాండ్లను ఎస్-ఎస్-బిజెపి ప్రభుత్వం ఆమోదించాల్సి వచ్చింది. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా సాగే ప్రగతిశీల ఉద్యమాలకు ఈ విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని ఎఐకెఎస్ పేర్కొంది. రాబోయే పోరాటాల్లో మరింత పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతాంగం పాల్గొనేలా ఉత్సాహాన్నిస్తుందని తెలిపింది.

వైసిపికి ఎదురుగాలి

(మొదటి పేజీ తరువాయి)

వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 55,749 ఓట్లు (29.43 శాతం), పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు 35,954 ఓట్లు (18.49 శాతం) పోలయ్యాయ. వైసిపిపై టిడిపి అభ్యర్థి చిరంజీవిరావు 28,208 ఓట్ల మెజారిటీ సాధించారు. రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించాక టిడిపి అభ్యర్థికి 94,509 ఓట్లు, వైసిపి అభ్యర్థికి 59,673 ఓట్లే లభించాయి.

తూర్పు రాయలసీమలో...

తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం- నెల్లూరు - చిత్తూరు జిల్లాలు) పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపొందారు. గురువారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై. శనివారం తెల్ల వారుజామున రెండు గంటల వరకూ కొనసాగింది. ఎలిమినేషన్ ఓటింగ్ ప్రక్రియతో వైసిపి మద్దతుదారు శ్యాంప్రసాద్‌రెడ్డి పేర్నా టిపై 34,110 ఓట్ల ఆధిక్యంతో కంచర్ల శ్రీకాంత్ గెలుపొందారు. మొత్తం 2,48,360 ఓట్లకుగాను కంచర్ల శ్రీకాంత్‌కు 1,24,181 ఓట్లు, శ్యాంప్రసాద్ రెడ్డికి 90,071 ఓట్లు వచ్చాయి.

తప్పుడు వీడియోలు పోస్టు చేసిన కేసులో కశ్యప్ అరెస్ట్

పాట్నా : తమిళనాడులో బీహార్‌కు చెందిన వలస కార్మికులను ఆ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వేధిస్తోందని తప్పుడు వీడియోలు పోస్టు చేసిన యూట్యూబర్ కశ్యప్‌ని ఎట్టకేలకు బీహార్ పోలీసులు అరెస్టు చేశారు. కశ్యప్‌ని పశ్చిమ చంపారన్ జిల్లా బెట్టియా వద్ద ఉన్న జగదీశ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కశ్యప్‌ను బీహార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఆర్థిక నేరాల శాఖ అధికారులు కశ్యప్ ఇంటికి వెళ్లి అతని ప్రాపర్టీలను అటాచ్ చేసుకున్నారు. దీంతో అతను బీహార్ పోలీసులకు లొంగిపోయాడు.తమిళనాడులో పనిచేస్తున్న బీహార్ వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ తప్పుడు వీడియోలను కశ్యప్ పోస్టు చేశాడు. బిజెపియేతర ప్రభుత్వాలపై ప్రజల్లో ఆగ్రహావేశాలు కల్పించే ఉద్దేశంతోనే ఈ తప్పుడు వీడియో సృష్టించాడని పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోలను చూసి భయాందోళన చెందిన బీహార్ కార్మికులు తమ పిల్లలతో హడావిడిగా స్వరాష్ట్రానికి వెళ్లేందుకు ప్రయత్నించారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా) PUB/0267

భారత రాష్ట్రపతి మరియు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్‌స్ట్రక్షన్), సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్‌లు ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01. నోటీసు ఆహ్వానం టెండర్ నం. : 04-సిఏఓ-సి-ఎన్‌సి-2023, తేది: 14.03.2023 పని పేరు: దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ : అకనాపేట - మెదక్ కొత్త బిజి లైన్: (1) అకనాపేట మరియు మెదక్ స్టేషన్స్ మధ్య నాల్లా మీదుగా ఆర్‌సిసి బాక్స్ (బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా) 1×4.00మీ.×4.00 మీ. గా కి.మీ. 9/7-8 వద్ద ప్రతిపాదించబడిన కొత్త బ్రిడ్జి నిర్మాణం నం.32/ఏ. (2) శమ్నాపూర్ స్టేషన్‌కు దారి తీసే రహదారిపై క్లాజ్ వే ఏర్పాటు. (3) అకనాపేట మరియు మెదక్ స్టేషన్‌ల మధ్య సిహెచ్ : 16000.00 మీ. వద్ద ఇప్పటికే ఉన్న వంతెన నం.51 (ఆర్‌యుబి) వద్ద కాలువ ఏర్పాటు. మరియు (4) అకనాపేట మరియు మెదక్ స్టేషన్ల మధ్య ఇప్పటికే ఉన్న ఆర్‌యుబిఎస్ కు రోడ్డు విధానాల కొరకు సిసి రోడ్ల ఏర్పాటు. వివరాలు: అంచనా విలువ: రూ.4,01,08,981.01. ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.3,50,600.00. పూర్తి కాలం : 12 (పన్నెండు నెలలు) ప్రారంభ తేది: 06.04.2023

క్ర.సం. : 2 నోటీసు ఆహ్వానం టెండర్ నం.: 05-సిఏఓ-సి-ఎన్‌సి-2023, తేది: 14.03.2023 పని పేరు: దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ : సికింద్రాబాద్ డివిజన్- ఖాజీపేట-కొండపల్లి స్టేషన్ల మధ్య విద్యుద్దీకరణతో ప్రతిపాదిత 3వ లైన్- పి.వే మెటీరియల్స్ రవాణా, బిజిని వేయడం మరియు ప్రతిపాదించబడిన ట్రాక్ లింక్ చేయడం, పాయింట్లు మరియు క్రాసింగుల యొక్క కూర్పు మరియు చొప్పించడం, స్టోన్ బల్లాస్ట్ యొక్క లీడింగ్ మరియు డంపింగ్, మోటుమర్రి (ఇప్పటికే ఉన్న) మరియు డోర్నకల్ జంక్షన్ (తో సహా) స్టేషన్ల మధ్య కి.మీ. 461.32 నుండి కి.మీ. 522.40 వరకు వెల్డింగ్ పట్టాలు, తయారీ మరయు 60 కిలోలు చొప్పించడం గిల్డ్ ఇన్సులేట్ రైలు జాయింట్స్ మరియు వివిధ పనుల అమలు. వివరాలు: అంచనా విలువ : రూ.40,84,87,788.39., ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.21,92,400.00., పూర్తి కాలం : 12 (పన్నెండు నెలలు), ప్రారంభ తేది: 06.04.2023 15.00 గం.

క్ర.సం. : 3. నోటీసు ఆహ్వానం టెండర్ నం.: 06-సిఏఓ-సి-ఎన్‌సి-2023, తేది: 15.03.2023. పని పేరు: దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ : నాందేడ్ డివిజన్ అకోల-ఖాండ్వా సెక్షన్- ఖాండ్వా-అమలఖుర్ద్ స్టేషన్ల మధ్య బిజి నుండి ఎమ్‌జి ట్రాక్ యొక్క గేజ్ మార్పిడి- గట్టు మరియు కటింగ్ లో ఎర్త్ వర్క్ యొక్క బ్యాలెన్స్ పనులు-ఆర్‌యుబి డ్రెయిన్ మరియు అప్రోచ్ రోడ్డు పనులతో పాటు రక్షణ పనులు మరియు ఇతర వివిధ పనులు, కాస్టింగ్ మరియు పిఎస్‌సి స్లాబ్‌లు మరియు బ్యాలస్ట్‌లను ప్రారంభించడం కొత్త క్రాసింగ్ స్టేషన్‌లో రిటైనర్లు, అమ్లాఖుర్ద్ షన్ యార్డ్ మరియు ఆర్‌యుబి కెఎన్‌డబ్ల్యూ ల మధ్య ఉపరితల కనెక్షన్ లైన్ మరియు ఎమ్ఎక్స్ స్టేషన్లు. వివరాలు: అంచనా విలువ: రూ.11,61,36,419.00., ధరావతు మొత్తం డిపాజిట్: రూ.7,30,700.00., పూర్తి కాలం: 03 (మూడు నెలలు), ప్రారంభ తేది: 06.04.2023 15.00 గం.

క్ర.సం. : 4 నోటీసు ఆహ్వానం టెండర్ నం.: 07-సిఏఓ-సి-ఎన్‌సి-2023, తేది: 15.03.2023. పని పేరు: ఖాజీపేట-కొండపల్లి స్టేషన్ల మధ్య విద్యుద్దీకరణతో ప్రతిపాదిత 3వ లైన్- ఎర్రుపాలెం (ఇప్పటికే ఉన్న) మరియు మోటుమూరి (తో సహా) స్టేషన్ల మధ్య 22 కి.మీ. (కి.మీ. 520-542) పొడవు కొరకు కోణీ మరియు మన్నికైన ట్రాక్ రాతి బ్యాలస్ట్ ప్రతిపాదిత అమరికతో పాటు, గట్టిగా, యంత్రం క్రష్ క్లీన్ యొక్క గేజ్ 50 మీ.మీ. సరఫరా మరియు డంపింగ్. వివరాలు: అంచనా విలువ: రూ.8,46,60,455.10., ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.5,73,300.00., పూర్తి కాలం: 04 (నాలుగు నెలలు), ప్రారంభ తేది: 06.04.2023 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. 2) టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి. 3) ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్.

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా) PUB/0268

భారత రాష్ట్రపతి మరియు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ తరపున టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ లో క్రింది విధమైన పనులు కొరకు ఇ-టెండర్ ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1 నోటీసు ఆహ్వానం టెండర్ నం.: ఇ(జిఎన్)/సిఎన్/2022-2023, తేది: 17.03.2023, పని పేరు: టెండర్ నం.: 15-2022-23-ఇ-జిఎస్-సిఎన్ ఖాజీపేట జంక్షన్-బల్లార్షా జంక్షన్ స్టేషన్ల మధ్య ఐబిలు, ఎల్‌సి గేట్లు మరియు ఎఫ్ఓబిలు కొత్తగా విద్యుత్ నిర్మాణం ఏర్పాట్లు. బల్లార్షా జంక్షన్ మరియు ఖాజీపేట జంక్షన్- కొండపల్లి సెక్షన్ల మధ్య 3వ లైన్ కొరకు మిగిలిన విద్యుత్ పనులు. వివరాలు: అంచనా విలువ: రూ. 4,37,81,111.00/-, ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.3,68,900.00/- డాక్యుమెంట్ విలువ: లేదు, పూర్తి కాలం: 06 (నెలలు), ముగింపు తేది: 10.04.2023 15.00గం.

క్ర.సం.: 2. నోటీసు ఆహ్వానం టెండర్ నం.: ఇ(జిఎన్)/సిఎన్/2022-2023, తేది: 17.03.2023, పని పేరు: టెండర్ నం.: 16-2022-23-ఇ-జిఎస్-సిఎన్ కొండపల్లి మరియు ఖాజీపేట జంక్షన్ బైపాస్ లైన్- ఖాజీపేట జంక్షన్, బల్లార్షా జంక్షన్- ఖాజీపేట జంక్షన్‌లో 11 కెవి పవర్ లైన్ క్రాసింగ్ మరియు మిగిలిన 33కెవి యొక్క తరలింపు/సవరణ. వివరాలు: అంచన విలువ: రూ. 1,23,63,692.00/-, ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.2,11,800.00/-, డాక్యుమెంట్ విలువ: లేదు. పూర్తి కాలం: 06 (నెలలు), ముగింపు తేది: 10.04.2023 15.00గం.

క్ర.సం.: 3. నోటీసు ఆహ్వానం టెండర్ నం.: ఇ(జిఎన్)/సిఎన్/2022-2023, తేది: 17.03.2023, పని పేరు: టెండర్ నం.: 17-2022-23-ఇ-జిఎన్-సిఎన్ అమలాఖుర్ద్-ఖాండ్వా [illegible] విభాగానికి [illegible] ఏర్పాట్లు- [illegible] వివిధ స్టేషన్లు [illegible] గదులు, [illegible] విద్యుత్ [illegible] ఏర్పాట్లు, [illegible] విశ్రాంతి గృహం మరియు సౌర వ్యవస్థ మొదలైనవి. వివరాలు: అంచనా విలువ: రూ. 4,55,26,634.00/-, ధరావత్తు మొత్తం డిపాజిట్: రూ.3,77,600.00/-డాక్యుమెంట్ విలువ: లేదు, పూర్తి కాలం: 12 (నెలలు), ముగింపు తేది: 10.04.2023 15.00గం.

1) బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. 2) ధరావత్తు మొత్తం చెల్లింపు టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా బ్యాంకింగ్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయాలి. 3) టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు సమర్పించాలి. 4) ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్.

A0384

తదుపరి టెండర్ నియమాలు/నిబంధనలు మరియు టెండర్ యొక్క వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ని సందర్శించండి.

నెలసరిలో ఉన్నప్పుడు రక్తస్రావం, నొప్పితో పాటే రక్తస్రావం అయిన ప్రతిసారీ అసహజంగా అనిపించడం, కదిలితే, మెదిలితే ఏదోలా ఉండడం, మెట్లు ఎక్కాలన్నా, దిగాలన్నా.. ఇబ్బంది పడడం, రాపిడి, దురద, రెండు కాళ్ల మధ్య మంట ఇలా ఒకటా రెండా ఒక్కొక్కరిది ఒక్కో సమస్య.. ప్రతి ఒక్కరికీ ఏదోక ఇబ్బంది. మార్కెట్లో అందుబాటులో ఉన్న రకరకాల ప్యాడ్లు వాడుతున్నా ఆ సమస్యల నుండి మాత్రం ఉపశమనం లభించడం లేదు.. అయితే అందరికీ తెలియకపోయినా.. కొంతమందికి తెలిసిన పీరియడ్ కప్‌ను నెలసరి సమయంలో ఉపయోగించడం వల్ల ఇటువంటి ఇబ్బందులన్నింటిని నుండి ఉపశమనం పొందవచ్చు. మరి దాన్ని ఎలా వినియోగించాలి.. ఏవైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా.. అనే వివరాలు, అవి వాడుతున్న వారి అనుభవాలు, డాక్టర్ల సలహాలు ఇప్పుడు తెలుసుకుందాం.

చిట్టి-చిలుక

చిట్టి ఇంటి దగ్గర చిలుక వచ్చి వాలింది. 'నేను బడికి పోను' అని చిట్టి ఏడవ సాగింది.

'ఏడవకు చిట్టి ఏమైంది బడికి పోవడానికి'అని చిలుక చిట్టిని అడిగింది.

'ఏమి కాలేదు. ఎందుకో నాకు బడికి పోవాలనిపించడం లేదు. చక్కగా పొలానికి పోయి ఆడుకోవాలనిపిస్తుంది' అంది చిట్టి.

'ఇవాళ ఒక్కరోజే కదా బడి ఉండేది. రేపు ఎలాగూ ఆదివారం ఆడుకోవడమే కదా' అని అంది చిలుక. దాంతో ఆ రోజు స్కూలుకు వెళ్లి. ఆదివారం అంతా చిట్టి పొలంలో చిలుకతో ఆడుకో సాగింది. ఎండకు చిట్టికి దాహం వేసింది. పొలం అంటేనే చిరాకు అనిపించింది.

యధావిధిగా చిలుక సోమవారం చిట్టి దగ్గరకు వచ్చి వాలింది. అప్పుడూ బడికి వెళ్ళనని గోల చేసింది చిట్టి.' అసలు నీకు బడి అంటే ఎందుకు భయం?' అని చిలుక చిట్టిని చిన్నగా ఆరా అడిగింది.

'నాకు లెక్కలు అంటే భయం. ఆ సార్ నన్ను చూడగానే ఎక్కాలు చెప్పమంటారు' అని చిట్టి ఏడవ సాగింది .

'అయ్యో అంతేనా ఏడవకు..ఏడవకు' అంటూ చిలుక సముదాయించబోయింది.

' లెక్కల సారు ప్రతిరోజూ పది ఎక్కాలు అప్పచెప్పాలంటారు. నాకేమో ఏడెక్కమూ, తొమ్మిదో ఎక్కము రానే రావడం లేదు. అని అసలు విషయం చెప్పి బావుర్మంది చిట్టి.

'అంతేనా! దానికి ఏడవాలా కష్టం అనుకోకుండా ఇష్టపడి చదువు తప్పకుండా వస్తుంది. ఏడు ఎక్కమే కాదు ఇరవ ఎక్కాలు వస్తాయి. అని చిట్టికి ధైర్యం చెప్పింది చిలుక. చిలుక మాటలతో శ్రద్ధగా చదవ సాగింది. కాసేపట్లోనే ఏడెక్కం వచ్చేసింది. ఆ సంతోషంతో తొమ్మిదోఎక్కం కూడా వచ్చేసింది. అంతే ఎగిరి గంతేసింది.తొందరగా బడికి వెళ్లి చకచకా ఎక్కాలు చెప్పింది చిట్టి.

- అమ్మిన వెంకట అమ్మిరాజు
పేరూరు, వాజేడు(మం)ములుగు(జిల్లా)

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ:
chinnaarips@gmail.com

'ఆ' సమస్య నుండి ఇలా ఉపశమనం పొందుదాం..

ప్రతి ఒక్కరూ నెలకు సరాసరి పదిహేను ఆపైన ఎక్కువ ప్యాడ్లు ఉపయోగిస్తున్నా రనుకుందాం. అలా పీరియడ్ మొత్తం కాల పరిధిలో అంటే నెలసరి మొదలైన వయసు నుండి మోనోపాజ్ వచ్చే వరకు సుమారు 6 వేల నుండి 17 వేల మధ్య ప్యాడ్లు వినియోగించాల్సి ఉంటుంది. అదే నెలసరిలో ఉన్న మహిళలు ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు వుంటే ఆ సంఖ్య ఎంతవుతుందో ఒక్కసారి అంచనా వేయండి.. మార్కెట్లో దొరికే అతి చవకైన ప్యాడు ధర కూడా రూ.30 పైమాటే.. అలా ఖర్చు కూడా ఎక్కువే.. పైగా నాసిరకం ప్యాడ్లు వాడకం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి..ఈ సమస్యల నుండి బయట పడాలంటే పీరియడ్ కప్ తప్పక వాడాల్సిందే.



పీరియడ్ కప్ అంటే ఏంటి..

ఈ కప్ గంట ఆకారంలో ఉంటుంది. దీన్ని వాడడం వల్ల అసలు పీరియడ్‌లో ఉన్నామన్న భావనే ఉండదంటున్నారు చాలామంది. పర్యావరణానికి ఎంతో మేలు చేసే ఈ కప్స్ హాస్పటల్ పరికరాల్లో వాడే సిలికాన్ పదార్థంతో తయారవుతున్నాయి. మన ఆరోగ్యానికి ఏవిధమైన హానీ చేయవు. ఆన్‌లైన్ మార్కెట్లో ఈ కప్స్ ఇప్పుడు రూ.300 నుండి రూ.1000 ధరలో రకరకాల సైజుల్లో లభిస్తున్నాయి. ఉపయోగించిన తరువాత శుభ్రం చేసుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. అలా ఒక్కో కప్ సుమారు 5 నుండి 6 ఏళ్ల సుదీర్ఘకాలం పనిచేస్తుంది.

ఎలా వాడాలి..

వెజీనా నుండి ఈ కప్‌ను లోపలికి పెట్టుకోవాల్సివస్తుంది. గర్భాశయ గోడలకు అది అమరిపోతుంది. దీంతో నెలసరి రక్తస్రావం నేరుగా కప్‌లోకి పడిపోతుంది. ప్యాడ్ అవసరమే ఉండదు. సాధారణ స్రావం అయ్యేవాళ్లు ఆరు, ఏడు గంటలు అలా ఉంచేసుకోవచ్చు. అధిక స్రావం అయ్యేవాళ్లు మాత్రం మూడు, నాలుగు గంటలకొకసారి తీసి శుభ్రం చేసుకోవాలి.

ఎవరెవరు ఉపయోగించొచ్చు..

అన్ని వయసుల వారూ ఈ కప్స్ వినియోగించొచ్చు. పెళ్లి కాని వారు.. పెళ్లయిన వారూ.. పెళ్లయి పిల్లలున్న వారు, పిల్లలు పుట్టని వారు, సాధారణ ప్రసవం అయినవాళ్లు.. ఇలా రకరకాల స్థితుల్లో ఉన్న వారికి వివిధ సైజుల్లో ఇవి లభిస్తాయి. అయితే ప్యాడ్లు దొరికినంత సులభంగా ప్రస్తుతం ఇవి మార్కెట్లో లభించడం లేదు. కాబట్టి ఆన్‌లైన్ మార్కెట్‌నే అనుసరించాలి.

- జ్యోతిర్మయి

సౌకర్యవంతంగా ఉంటాయి

నేను ఈ కప్స్ 8 ఏళ్ల నుండి వాడుతున్నాను. చాలా సౌకర్యంగా ఉంటుంది. నాతో పాటు మా సిబ్బంది అందరికీ ఈ ప్యాడ్లు వినియోగించమని సూచించాను. మొదట్లో ఇబ్బందిపడ్డా ఆ తరువాత వారంతా చాలా సంతోషించారు. ప్యాడ్ల వినియోగం వల్ల పర్యావరణం చాలా కలుషితమవుతుంది. ఆరోగ్య సమస్యలూ వస్తాయి. కప్ వాడకం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అన్ని వయసుల వారూ ఉపయోగించవచ్చని డాక్టర్లు సలహాలిస్తున్నారు. మా సిబ్బందికి, మా స్కూలు పిల్లలకు వీటిపై అవగాహన కల్పించడంలో నేను ఎప్పుడూ ముందుంటాను. ఆన్‌లైన్‌లో పెద్ద మొత్తంలో కప్స్ ఆర్డరు పెట్టి పంచిపెడుతుంటాను. ఖర్చు భరించ లేని వాళ్లకు ఉచితంగా ఇస్తాను. ఇంత మంచి ప్రొడక్టు గురించి అందరూ తెలుసుకోవాలి. మా స్కూలుకు వచ్చే అతిథులకు ముఖ్యంగా మహిళలకు ఈ కప్‌ను బహుమతిగా అందిస్తాను. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ పీరియడ్ కప్ ఉపయోగించాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది.

బి.ఇంద్రాణి, ఎంఎస్‌సి, ఎంఇడి,
అరవింద హైస్కూల్ ప్రిన్సిపాల్, కుంచనపల్లి.

మూడేళ్ల నుండి వాడుతున్నాను. మా మేడమ్ వీటి గురించి చెప్పి ఇచ్చిన తరువాత కొన్ని నెలల పాటు వాడకుండా అలాగే ఉంచేశాను. కాని ఆ తరువాత వాడడం మొదలుపెట్టాక చాలా సౌకర్యంగా ఉంటోంది. అసలు పీరియడ్‌లో ఉన్నామనే తెలియడం లేదు. గతంలో నాకు పీరియడ్ సమస్యలు దురద, మంట వంటివి ఉండేవి. ఇప్పుడవేమీ లేవు.

పూర్ణశ్రీ, పాతూరు.

నాకు గిఫ్ట్‌గా ఇది ఇచ్చారు. రెండేళ్లు వాడకుండా పక్కనపెట్టేశాను. యూట్యూబ్ వీడియోస్ చూసి కొంతమంది డాక్టర్ల సూచనతో ప్రయత్నించాను. మొదటిసారే చాలా బాగా అనిపించింది. పీరియడ్‌లో ఉన్నామని అసలు అనిపించదు. ప్రతి పీరియడ్‌లో ఎంత కొలతలో రక్తస్రావం అవుతుందో కూడా తెలుసుకోవచ్చు. చాలా బాగుంటుంది.

లావణ్య, కుంచనపల్లి.

కాలుష్యాన్ని తగ్గించడంలో ఇవి చాలా బాగా ఉపయోగపడతాయి. ఐదేళ్ల నుండి వాడుతున్నాను. మొదటిసారి ఇబ్బందిపడ్డా, ఆ తరువాత ఏవిధమైన ఇబ్బందీ లేదు. పిల్లలు కూడా ఉపయోగించవచ్చని మా మేడమ్ చెప్పారు. చాలా బాగుంది.

అమ్మాజీ, కుంచనపల్లి.

ఐదారేళ్ల నుండి వాడుతున్నాను. ఇన్‌ఫెక్షన్స్ ఉంటాయోమోనని మొదట్లో భయపడ్డాను. కాని అలా ఏమీ లేదు. రకరకాల సైజుల్లో దొరుకుతాయి. ధైర్యంగా వాడొచ్చు. భయం ఉండకూడదు.

సునీత, ఉండవల్లి.

అందరూ వాడొచ్చు..

ఈ కప్స్ అందరూ వాడొచ్చు. గర్భసంచి నుండి వెజీనా వరకు ఉండే సర్విక్స్ (గర్భాశయ ముఖ ద్వారం) పొడవును బట్టి స్మాల్, మీడియం, లార్జ్ సైజుల్లో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. కప్ తీసి పెట్టడం వల్ల వెజీనా కండరాలేవీ వదులవ్వవు. గర్భసంచి ఇబ్బందులున్నవాళ్లు కూడా డాక్టరు సలహా మేరకు కప్ వాడొచ్చు. లోపలికి పెట్టడం వల్ల ఎటువంటి గాయాలు అవ్వవు. సరైన పొజిషన్‌లో ఉండి అమర్చుకోవాలి. మొదట్లో కప్ పెట్టుకున్న తరువాత అవసరమైతే ప్యాడ్ పెట్టుకోవచ్చు. అలవాటయ్యాక ప్యాడ్స్ వాడనవసరం లేదు. కొత్తగా వాడేవారు పీరియడ్ వచ్చినప్పుడు కంటే ముందు ఒకసారి ప్రయత్నించి చూస్తే కొంత భయం పోతుంది. కప్ గోడలు చాలా మృదువుగా ఉంటాయి. ఎలా మడిస్తే అలా ముడుచుకుపోతాయి. ఒకవేళ ఇంకా సులభంగా ఉండాలంటే వాటర్ బెస్ట్ లూబ్రికేంట్ ఉపయోగించవచ్చు.

డాక్టర్ ఎం విజయలక్ష్మి, ఎంబిబిఎస్, డిజిఒ.

అన్ని పనులు చేసుకోవచ్చు

మొదట్లో దీనిని తీయడానికి పెట్టడానికి కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది. కానీ ఒకసారి అలవాటయితే దానంత సౌకర్యవంతంగా ఏదీ ఉండదు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అన్నిటికంటే ఇది బెస్ట్ ఆప్షన్ అని నేను చెబుతాను. అది వాడుతున్నప్పుడు యధావిధిగా అన్ని పనులు చేసుకోవచ్చు. స్విమ్మింగ్ వెళ్లాలనుకున్న వాళ్లు స్విమ్మింగ్ చేయొచ్చు. యే పనైనా (ఎక్సర్సైజ్, వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్) ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు. ధర కూడా సానిటరీ పాడ్స్ తో పోలిస్తే చాలా తక్కువ. తక్కువ రక్త స్రావం అయ్యే వారు పన్నెండు గంటల వరకు దాని గురించి మర్చిపోవచ్చు. 12 గంటలకు మాత్రం ఒకసారి తీసి క్లీన్ చేసుకుని మళ్లీ పెట్టుకోవాల్సి ఉంటుంది. అదే ఎక్కువ స్రావం అయ్యేవారు 5-6 గంటలకు ఒకసారి క్లీన్ చేసుకోవాల్సి ఉంటుంది. నిజానికి ప్యాడ్స్ వాడుతున్నప్పుడు బాగా చిరాగ్గా ఉంటుంది. ఎక్కడ లీక్ అవుతుందో అని భయంగా ఉంటుంది. స్రావం అయినపుడు తెలుస్తూ ఉంటుంది. కూర్చున్న, లేచినా ఇబ్బందిగా ఉంటుంది. కానీ ఈ కప్ వల్ల అలాంటి ఇబ్బందులు ఏమీ ఉండవు. ఒకసారి సెట్ అయ్యే సైజ్ దొరికింది అంటే ఇంక అది ఎప్పటికీ వాడుకుంటూ ఉండవచ్చు. మొదటి రెండు మూడు నెలలు అలవాటు అయ్యేంత వరకు కప్‌తో పాటు ప్యాడ్స్ కూడా అవసరం పడతాయి. అలవాటయ్యాక కప్ గురించి మీ అనుభవాలను మీ స్నేహితులతో పంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు.

డాక్టర్ సి దేశం, కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్.

సమస్యలు ఏవీ వుండవు..

కప్స్ వాడడం వల్ల ఏవిధమైన సమస్యలు ఉండవు. ఇది వందశాతం ఆరోగ్యకరమైనది. ప్యాడ్లు వాడకం వల్ల మనకు తెలియకుండానే పర్యావరణానికి చేటు చేసినవాళ్లమవుతాం. కాని ఈ కప్స్ వాడకం వల్ల పర్యావరణం దెబ్బతినదు. యుటెరస్ పొజిషన్ బట్టి కొంతమందికి ఇబ్బందికరంగా అనిపించవచ్చు. మరికొంతమందికి వెజైనిస్‌మస్ సమస్య ఉంటుంది. ఏవిధమైన సమస్యలు లేని వారు మాత్రం దీన్ని నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చు. వాడే ముందు నీళ్లల్లో ఉడకబెట్టాలి. వాడేటప్పుడు కప్‌లో నిండిన రక్తస్రావాన్ని ఒంపేసి నీళ్లల్లో కడిగి వాడుకోవచ్చు. పీరియడ్ మొత్తం పూర్తయ్యాక మళ్లీ ఇంకోసారి నీళ్లల్లో ఉడకబెట్టి ఆరిన తరువాత భద్రపర్చుకోవాలి. స్త్రీ పునరుత్పత్తి అవయవాల్లో యూరిన్ ద్వారం, గర్భశాయ ద్వారం, మల ద్వారం వేటికవే ప్రత్యేకంగా ఉంటాయి. కాబట్టి కప్ పెట్టుకున్న తరువాత యూరిన్ వెళ్లాలంటే ఇబ్బందేమీ ఉండదు. ఈ కప్ ఎలా మడిస్తే అలా ముడుచుకుంటుంది. కాబట్టి దీన్ని పెట్టుకునేటప్పుడు వీలైనట్లుగా మడతపెట్టుకోవాలి. లోపలి గోడలకు తగలగానే ఫిక్స్ చేసినట్లు ఒకసారి తిప్పుకుంటే సరిగ్గా ఫిట్ అవుతుంది. పొజిషన్ సరిగ్గా అమరకపోతే కంగారు పడాల్సిన పనిలేదు. బలవంతంగా తోయడం వల్ల వెజినా కండరాలపై ఏవిధమైన ఒత్తిడి పడదు. మొదట్లో కొంచెం నొప్పి ఉన్నా.. ఒక్కసారి సరిగ్గా అమరితే ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

డాక్టర్ యోజిత, ఎండి పీడియాట్రిక్.

వినియోగదారులపై విద్యుత్ సబ్సిడీ భారం

వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ సబ్సిడీ భారాన్ని వ్యవసాయేతర వినియోగదారులపై మోపేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూపొందించిన ఫార్ములా తావిస్తుంది. ఇంధన, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద ఎపిఇఆర్‌సి నిర్దేశించిన ఫార్ములా ఇందుకు తావిస్తుంది. 2021-22 సంవత్సరానికి నాలుగు త్రైమాసికాలకు మూడు డిస్కంలు ఎఫ్‌పిపిసిఎ క్లైయిమ్‌లపై కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో దీనిపై అభ్యంతరాలు తెలిపాం. ఇఆర్‌సి ఫార్ములా ప్రకారం సంబంధిత త్రైమాసికంలో కమిషన్ వార్షిక ఛార్జీల ఉత్తర్వుల్లో (ఆర్‌ఎస్‌టివో) నిర్దేశించిన దానికంటే విద్యుత్ కొనుగోలు వ్యయం పెరిగితే, దానిని సగటున యూనిట్‌కు ఎంత అవుతుందో లెక్కగట్టాలి. దీనిని వినియోగదారులందరికీ యూనిట్‌కు ఒకే రీతిలో ఎఫ్‌పిపిసిఎ మొత్తాన్ని డిస్కంలు వసూలు చేయాలి. వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌కు సంబంధించిన వ్యయాన్ని డిస్కంలు ప్రభుత్వం నుంచి వసూలు చేసుకోవాలి. కమిషన్ ఆర్‌ఎస్‌టిఓలో నిర్ణయించిన పరిమితికి మించకుండా వ్యవసాయ విద్యుత్ వినియోగం ఉంటే, ఈ ఫార్ములా వల్ల సమ్యలేమి ఉండవు. ఆ పరిమితికి మించి వ్యవసాయ విద్యుత్ వినియోగం ఉంటే అదనపు వినియోగంపై ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీలో గణనీయమైన మొత్తం వ్యవసాయేతర వినియోగదారులపై పడేందుకు దారితీస్తుంది. అలా కాకుండా ఈ మొత్తాన్ని ప్రభుత్వం నుంచే డిస్కంలు వసూలు చేసుకునే విధంగా లెక్కగట్టాలని కమిషన్‌ను కోరాం. బహిరంగ విచారణల సందర్భంగా ఈ అంశాన్ని డిస్కంల గణంకాలతోనే వివరించినప్పుడు, డిస్కంలు, కమిషన్ నుంచి స్పష్టమైన ప్రతిస్పందన రాలేదు. 2021-22 నాలుగు త్రైమాసికాల ఎఫ్‌పిపిసిఎ క్లైయిమ్‌లపై ఈ నేల మొదటి తేదిన కమిషన్ ఇచ్చిన ఉత్తరాల్లో ఈ అభ్యంతరాన్ని అభ్యంతరదారుల వక్రభాష్యంగా కమిషన్ అభివర్ణించింది. 2021-21 ఏడాదికి ఎల్‌టి వ్యవసాయానికి యూనిట్‌కు కాస్ట్ ఆఫ్ సర్వీస్‌ను కమిషన్ రూ.4.51లు(ఎస్‌పిడిసిఎల్), రూ.6.40(ఇపిడిసిఎల్), రూ.6.28(సిపిడిసిఎల్)గా నిర్ణయించింది. అదే సంవత్సరం రెండో త్రైమాసికానికి డిస్కంలు లెక్కగట్టిన ఎఫ్‌పిపిసిఎ మొత్తాలు యూనిట్‌కు రూ.0.0964(ఎస్‌పిడిసిఎల్),0.01174(ఇపిడిసిఎల్), రూ.0.1780(సిపిడిసిఎల్). ఆర్‌ఎస్‌టివోలో కమిషన్ నిర్ణయించిన దానికి మించి ఎల్‌టి వ్యవసాయానికి సరఫరా చేసిన విద్యుత్ పరిణామం పెరిగితే దానికి కూడా ఈ సంవత్సరం ప్రకారం యూనిట్‌కు పై మొత్తాల ప్రకారం ప్రభుత్వం నుంచి డిస్కంలు క్లైయిమ్ చేస్తాయి. అలా చేసినప్పుడు, అదనంగా సరఫరా చేసిన విద్యుత్‌కు అయ్యే అదనపు వ్యయం వినియోగదారులు చెల్లించాల్సిన ఎఫ్‌పిపిసిఎ మొత్తాల్లో చేరుతుంది. అదనపు మొత్తం(కాస్ట్ ఆఫ్ సర్వీస్-యూనిట్‌కు ఎఫ్‌పిపిసిఎ మొత్తం) రూ.4.4164 లు(ఎస్‌పిడిసిఎల్), రూ.6.2974(ఇపిడిసిఎల్), రూ.6.1180(సిపిడిసిఎల్) చొప్పున ఎఫ్‌పిపిసిఎలో భాగంగా వినియోగదారులపై అన్యాయంగా అదనపు భారం పడుతుంది. కమిషన్ నిర్ణయించిన పరిమితి వినియోగంపై ఎఫ్‌పిపిసిఎ మొత్తంతో పాటు అదనపు వినియోగం నిమిత్తం కొనుగోలు చేసిన విద్యుత్‌కు అయిన మొత్తం వ్యయానికి కూడా వేరుగా చూపి డిస్కంలు ప్రభుత్వం నుంచి అదనపు సబ్సిడీగా పొందాలి. కమిషన్‌కు లిఖితపూర్వకంగా సమర్పించిన అంశాల్లో ఈ వివరణ కూడా చేర్చినా ఎఫ్‌పిపిసిఎ ఉత్తర్వుల్లో దీనిని పొందుపరచలేదు. అభ్యంతరదారులు ఫార్ములాను వక్రీకరించినట్లు కమిషన్ పేర్కొంది. ఉత్తర్వుల్లో 14వ అనుబంధంగా చేర్చిన పట్టికలో కమిషన్ అనుమతించిన మేరకు వ్యవసాయ వినియోగం జరిగితే సబ్సిడీ భారం వినియోగదారులపై పడదని చెప్పి, అదనపు వినియోగం జరిగితే ఏమి జరుగుతుందనేది వివరించకుండా దాటవేసింది. ప్రతి నెలా యూనిట్‌కు 50పైసాలకు మించకుండా డిస్కంలు కమిషన్ అనుమతి లేకుండా వినియోగదారుల నుంచి వసూలు చేసుకునేందుకు అనుమతించింది. దీనివల్ల వ్యవసాయానికి జరిగే అదనపు విద్యుత్ సరఫరాపై వినియోగదారులకు అదనపు భారం పడుతుంది. ఆ మేరకు ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ తగ్గుతుంది. ఏడాది చివర ఎఫ్‌పిపిసిఎ మొత్తాలపై విచారణ జరిపినప్పుడు తేడాలను పరిశీలించి సర్దుబాటు చేస్తామని కమిషన్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎఫ్‌పిపిసిఎ రెగ్యులేషన్‌కు సవరణలు ప్రతిపాదిస్తూ వాటిపై సూచనలు, అభ్యంతరాలను కోరుతూ గత నెల 10వ తేదీన కమిషన్ జారీ చేసిన ముసాయిదా కూడా పాత ఎఫ్‌పిపిసిఎ ఫార్ములానే కమిషన్ కొనసాగించింది. కమిషన్ నిర్ణయించిన పరిమితికి మించి జరిగే ఉచిత వ్యవసాయ విద్యుత్‌కు ప్రభుత్వం నుండి వసూలు చేయాల్సిన సబ్సిడీని ఎలా లెక్కగట్టాలనే దానిపై వివరణ కూడా ఇవ్వలేదు. దీనిపై కూడా మరోసారి అభ్యంతరాలను లేవనెత్తుతాం. సవరించే ఎఫ్‌పిపిసిఎ రెగ్యులేషన్‌లో నైనా కమిషన్ వ్యవసాయానికి సరఫరా చేసే అదనపు విద్యుత్‌పై సబ్సిడీని వినియోగదారులపై మోపకుండా మొత్తం ప్రభుత్వం నుంచి వసూలు చేసుకునే రీతిలో మార్పులు చేసి స్పష్టమైన వివరణ ఇస్తుందా అనేది చూడాల్సి ఉంది.

- ఎం వేణుగోపాలరావు, విద్యుత్ నిపుణులు

ఇఆర్‌సి ఫార్ములాతో కొత్త చిక్కులు

నేడు విశాఖలో భారత్, ఆసీస్ వన్డే మ్యాచ్

పొంచి వున్న వర్షం ముప్పు

ప్రజాశక్తి - పిఎం.పాలెం, ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నంలోని ఎసిఎ - విడిసిఎ డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఇండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. కోస్తాంధ్రలో గురువారం నుంచి చిరు జల్లులు పడుతున్న నేపథ్యంలో శనివారం స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. భారీ వర్షాలకు అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో క్రీడాభిమానుల్లో కొంత ఆందోళన నెలకొంది. ఈ మ్యాచ్ ఆదివారం మధ్యాహ్నం 1:30 నుంచి రాత్రి 10:30 వరకూ జరగనుంది. ఎంతటి పెద్ద వర్షం పడినా అరగంటలో మైదానంలో వర్షం నీరు బయటకు పోయేలా అండర్ గ్రౌండ్ డ్రైన్ సిస్టమ్ ఇక్కడ ఉందని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు. ఈ స్టేడియం 28 వేల సీట్ల సామర్థ్యం కలిగి ఉంది. టికెట్ల విక్రయాలు ప్రారంభమైన కొద్ది గంటల్లోనే హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. మరోపక్క ఈ అంతర్జాతీయ వన్డే క్రికెట్ మ్యాచ్‌కు పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తోంది.

విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, చాహల్, షమీ తదితరులు

విశాఖ చేరుకున్న ఆటగాళ్లు

మొదటి మ్యాచ్ ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం భారత్, ఆస్ట్రేలియా ఆటగాళ్లు ముంబయి నుంచి విశాఖకు చేరుకున్నారు. క్రికెటర్లు విశాఖలో అడుగుపెట్టే సమయానికి వర్షం స్వాగతం పలికింది. ఇరు జట్ల ఆటగాళ్లు విమానాశ్రయం నుంచి నేరుగా బస ఏర్పాటు చేసిన రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకున్నారు.

ఇండియన్ సూపర్‌లీగ్

టైటిల్ విజేత మోహన్ బగాన్

- పెనాల్టీ షూటౌట్‌లో బెంగళూరుపై గెలుపు

మార్గోవా(గోవా): ఇండియన్ సూపర్‌లీగ్(ఐఎస్‌ఎల్) 2022-23 సీజన్ టైటిల్‌ను ఎటికె మోహన్ బగాన్ జట్టు గెలుచుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ఎటికె మోహన్ బగాన్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 4-3గోల్స్ తేడాతో బెంగళూరు ఎఫ్‌సిపై గెలిచింది. మ్యాచ్ నిర్ణీత సమయం ముగిసే సమయానికి ఇరుజట్లు 2-2గోల్స్‌తో సమంగా నిలువగా.. అదనపు సమయంలోనూ ఇరుజట్లు మరో గోల్ చేయడంలో విఫలమయ్యాయి. ఇక ఏటికే మోహన్ బగాన్ తరపున డిమిట్రీ పెట్రాలోస్ 14, 85వ ని.లో లభించిన పెనాల్టీలను గోల్స్‌గా మలిచాడు. ఇక బెంగళూరు ఎఫ్‌సి తరఫున కెప్టెన్ సునీల్ ఛెత్రీ(45+5) పెనాల్టీని గోల్‌గా మలచగా.. మరో గోల్‌ను రాయ్ కృష్ణ(78వ ని.)లో చేశాడు. దీంతో తొలి రెండు అర్ధభాగాల సమయం ముగిసే సరికి ఇరుజట్లు 2-2తో సమంగా నిలిచాయి. అదనపు సమయం తొలి అర్ధభాగంలోనూ ఇరుజట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. రెండో అర్ధభాగం అదనపు సమయంలోనూ ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలం కావడంతో విజేతను నిర్ణయించడానికి పెనాల్టీ షూటౌట్‌కు దారితీసింది.

సెమీస్‌లో ఓడిన త్రీసా-గాయత్రి

ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్ సెమీస్‌కు చేరిన ఏకైక జంట త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ సెమీస్‌లో ఓటమిపాలయ్యారు. శనివారం జరిగిన సెమీస్ పోటీలో గాయత్రి-త్రీసా జోడీ 10-21, 10-21తో టాప్‌సీడ్ లీ-బెక్(కొరియా) చేతిలో వరుససెట్లలో ఓడారు. గత సీజన్‌లోనూ సెమీస్‌కు చేరిన ఈ యువ షట్లర్ల జోడీ ఈసారి సెమీస్‌లోనే నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌ను భారత జోడీ కేవలం 46నిమిషాల్లోనే చేజార్చుకుంది.

బడ్జెట్‌పై మండలిలో వాడీవేడి చర్చ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలపై శనివారం శాసన మండలిలో వాడీవేడిగా చర్చ జరిగింది. చర్చపై ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమాధానం చెప్పకుండానే సభ ఆదివారానికి వాయిదా పడింది. తొలుత చర్చను ప్రారంభించిన వైసిపి ఎమ్మెల్సీ పండుల రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. మోడీ విధానాల వల్ల దేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుదేలయ్యాయని అన్నారు. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. బ్లాక్ మనీ అంతా బ్యాంకులకు చేరిందన్నారు. బడా బాబులు, కార్పొరేట్ శక్తులకు మేలు జరగ్గా పేదలకు తీవ్ర ఇబ్బంది కల్గిందన్నారు. కరోనా సమయంలో కనీసం ఆక్సిజన్ అందించలేక కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల వేలాదిమంది చనిపోయారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం మాత్రమే అమలవుతుందని, అభివృద్ధి లేదనడం సరికాదన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఓటమిపై వ్యాఖ్యానిస్తూ ఒకసారి గెలవాలంటే అప్పుడప్పుడు ఓడిపోవాలన్నారు.

రాష్ట్రంలో విద్యాశాఖకు కేటాయింపులు బాగున్నా, పథకాలు అమలు చేస్తున్నా.. విద్యార్థులకు చదువు మాత్రం సరిగ్గా సాగడం లేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకపోవడం కూడా ఒక కారణం అన్నారు. విద్యార్థులు కనీసం తెలుగు చదవలేకపోతున్నారని పేర్కొన్నారు. ఉన్నత విద్య మొత్తం కార్పొరేట్ సంస్థలకు అప్పగించి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందన్నారు. రాష్ట్రంలో యువత తయారీ రంగంవైపు దృష్టి సారించడం లేదన్నారు. సాఫ్ట్‌వేర్ రంగం వైపు పరుగులు పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నా.. ప్రైవేటు ఆస్పత్రిలో ఈ సొమ్ముకు చికిత్సలు, శస్త్ర చికిత్సలు జరగడం లేదని, అదనంగా వసూలు చేస్తున్నారని అన్నారు.

బడ్జెట్‌పై చర్చ జరిగే సమయంలో వైసిపి నుంచి చాలా మంది సభ్యులు లేరని, టిడిపి వారు మొత్తం వెళ్లిపోయారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఉపాధి లేదు... కార్మికులకు కనీస వేతనాలు లేవు.. ఇవన్నీ అమలు చేయకుండా కొంతమందికి నగదు బదిలీ చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు.

బిజెపి సభ్యుడు వాకాటి నారాయణరెడ్డి నెల్లూరు జిల్లాలో సోమేశ్వర ఆలయం వరదల్లో కొట్టుకుపోయిందని, కానీ ఇంత వరకు పునర్నిర్మించలేదని, కానీ మసీదు, చర్చి అయితే ఇలాగే వదిలేస్తారా? అని ప్రశ్నించారు. దీనిపై వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మతపరమైన వ్యాఖ్యలు సరికావని మండలి ఛైర్మన్ మోషేను రాజు పేర్కొన్నారు.

శివాలెత్తిన డివైన్

గుజరాత్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

ముంబయి: బ్రాబౌర్న్ వేదికగా జరిగిన మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో బెంగళూరు జట్టు వరుసగా రెండో విజయాన్ని సాధించింది. గుజరాత్ నిర్దేశించిన 189పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు జట్టు 15.3 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి ఛేధించింది. కెప్టెన్ స్మృతి మంధాన-సోఫీ డివైన్ కలిసి తొలి వికెట్‌కు 125పరుగులు జోడించారు. వీరిద్దరూ కేవలం 54బంతుల్లోనే సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశారు. మంధాన(37; 31బంతుల్లో 5ఫోర్లు, సిక్సర్), సోఫీ డివైన్ (99; 36బంతుల్లో 9ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. ఆ తర్వాత ఎలీసా ఫెర్రీ(19), హీధర్ నైట్(22) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సోఫీ డివైన్‌కు లభించింది. ఈ గెలుపుతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో 4వ స్థానానికి ఎగబాకింది. ఇక డివై పాటిల్ వేదికగా శనివారం జరిగిన మరో పోటీలో ముంబయి ఇండియన్స్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ముంబైపై యుపి వారియర్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 127పరుగులకే కుప్పకూలగా.. ఛేదనలో మెక్ గ్రాత్(38), గ్రేస్ హర్రీస్(39) బ్యాటింగ్ రాణించి మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మకు లభించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68